





# ఆకాంక్ష

T/TG/2024/0523/7229/1544

తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ  మంగళవారం 01 -07-2025  సంపుటి : 01 సంచిక :202  ఎడిటర్ : పెనుగొండ సతీష్  పేజీలు : 08  వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla


## తెలంగాణ జాగృతి ఒత్తిడికి

# ప్రభుత్వం దిగొచ్చింది

### ఇది మా విజయం, కవిత ఇంట్రెస్టింగ్ ట్వీట్

- భద్రాచలం 5 గ్రామాల విలీనం
- సుదీర్ఘ వివాదం, తెలంగాణ జాగృతి విజయం
- ఎమ్మెల్సీ కవిత ఇంట్రెస్టింగ్ ట్వీట్



**తెలంగాణ, ఆకాంక్ష :**
భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ప్రస్తుతం ఏపీలో అతర్భాగంగా ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణలో తిరిగి విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హర్షం వ్యక్తం చేశారు. ఇది ఆ ఐదు గ్రామాల ప్రజలు, తెలంగాణ జాగృతి సాధించిన విజయమని ఆమె ట్వీట్ చేశారు. ఐదు గ్రామాల ప్రజలు విద్య, వైద్యం వంటి అవసరాల కోసం నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కవిత పేర్కొన్నారు. వారి దుస్థితిపై తెలంగాణ జాగృతి ఈ నెల 20న నిర్వహించిన 'పోలవరం – తెలంగాణపై జలఖడ్గం' రౌండ్ టేబుల్ సమావేశం తర్వాతే రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చిందని ఆమె తెలిపారు.

## ఆ ప్రాంతాలకు స్పెషల్ బస్సులు

- హైదరాబాద్ వాసులకు గుడ్‌న్యూస్
- నగరంలోని కొత్త రూట్లలో ఆర్టీసీ బస్సులు
- రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్ ఆకాంక్ష :**
హైదరాబాద్ నగరంలో కొత్త కాలనీలు పెరుగుతున్న నేపథ్యంలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గుడ్‌న్యూస్ చెప్పారు. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త రూట్లలో ఆర్టీసీ బస్సులను నడిపిస్తున్నామని తెలిపారు. ఒకే రూట్‌లో వెళ్లేందుకు ఎక్కువ మంది ప్రయాణికులు ఉంటే.. అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయా రూట్లలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బస్సులు వేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ముషీరాబాద్‌లో పదవీ విరమణ పొందుతున్న 14 మంది ఆర్టీసీ ఉద్యోగులను అభినందించిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాటారు. ఆర్టీసీలో జరుగుతున్న సంస్కరణలు, డిజిటల్ చెల్లింపుల అమలు, మహా లక్ష్మి పథకం ప్రగతిని వివరించారు.



మిగతాది 2 లో...

## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

- చెవిరెడ్డితో పాటు వెంకటేశ్ నాయుడు పోలీస్ కస్టడీ
- విచారణ కోసం జులై 1 నుంచి 3 వరకు కోర్టు అనుమతి
- ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలీసుల విచారణ
- ఇదే కేసులో చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి బెయిల్ పిటిషన్ తిరస్కరణ

మిగతాది 2 లో...

## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

- ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ పోటీల్లో గెలిచిన వారికి బహుమతి
- రాష్ట్రానికి చెందిన 15 మంది క్రీడాకారులకు లబ్ధి
- మొత్తం రూ.91.75 లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా నిధుల విడుదల

## ఊరుకునే ప్రసక్తే లేదు'

### పేదల ఇండ్లే లక్ష్యంగా కూల్చివేతలు ఇది సరైన చర్య కాదు ప్రభుత్వంపై ఈటల ఫైర్



**ఆకాంక్ష :** కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. హైడ్రా కూల్చివేతలపై ఇదివరకే ఘాటు వ్యాఖ్యలు చేసిన ఆయన.. మరోసారి సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ఇళ్ల కూల్చివేతలను టార్గెట్ చేస్తూ కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ (సోమవారం) జవహర్ నగర్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. పేదల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రశ్నించారు. '30, 60 గజాల్లో ఇళ్లు కట్టుకునేవాడు పేదవాడా? ధనవంతుడా? మూరు?లారా..' అని ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి కళ్లు కనబడటం లేదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో అత్యంత ఖరీదైన బంజారా హిల్స్‌లో రూ.50 కోట్లు, రూ.60 కోట్లు, రూ.100 కోట్ల విలువైన భూములను కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని ఆరోపించారు. ఆ భూములను రిజిస్టర్ చేయడానికి జీవో నెం.58, 59 తీసుకొచ్చారని గుర్తు చేశారు. 'వాటిని రిజిస్టర్ చేయడానికి జీవో నెం.58, 59 తీసుకొచ్చారు కదరా నాలిలిలి' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పేదల జీవితాలతో చెలగాటమాడితే ఏం రాదని.. రేవంత్ ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటోందని వారి శాపం తప్పక తగులుతుందని ఈటల హెచ్చరించారు. లంచాలు ఇవ్వకపోతే ఇళ్లను గద్దల్లా వాలి కూల్చేస్తున్నారని ఆరోపించారు. ఇకనైనా నిరుపేదల విషయంలో ప్రభుత్వం


మిగతాది 2 లో...

# టీటీడీ కీలక నిర్ణయం..ప్రత్యేక యాప్

- తిరుమల శ్రీవార సేవకుల విషయంలో టీటీడీ కీలక నిర్ణయం
- వృత్తి నిపుణులైన శ్రీవారి సేవకుల కోసం ప్రత్యేక యాప్
- నెల రోజుల్లో అప్లికేషన్ అందుబాటులోకి తీసుకవచ్చే పని
- ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణులను శ్రీవారి సేవకు వినియోగించుకో- వాలని టీటీడీ

మిగతాది 2 లో...

**తిరుమల ఆకాంక్ష :**
తిరుమల తిరుపతి దేవస్థానం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు టీటీడీ శ్రీవారి సేవకులను నియమిస్తూ ఉంటుంది. శ్రీవారి భక్తులు స్వచ్ఛందంగా శ్రీవారి సేవకులుగా సేవ చేసుకునేందుకు ముందుకు వస్తుంటారు. ఈ క్రమంలోనే శ్రీవారి సేవకులకు సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. వృత్తి నిపుణులైన శ్రీవారి సేవకుల కోసం ప్రత్యేక



## ఏపీకి కేంద్రం షాక్.. బనకచర్లకు నో పర్మిషన్

- బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వానికి షాక్
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అనుమతి ఇవ్వడానికి నిరాకరించింది
- ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ

మిగతాది 2 లో...



**ఆంధ్రప్రదేశ్ ఆకాంక్ష :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్రం షాకిచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది. పోలవరం – బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వలేమని కేంద్ర

## ప్రధాని మోదీ విదేశీ పర్యటన

- జూలై 2 నుంచి 9 వరకు ప్రధాని మోదీ 8 రోజుల విదేశీ పర్యటన
- ఘనా, ట్రినిడాడ్, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శించనున్న ప్రధాని
- బ్రెజిల్‌లో జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్న మోదీ
- గ్లోబల్ సౌత్ దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే ప్రధాన లక్ష్యం
- దశాబ్దాల తర్వాత ఘనా, ట్రినిడాడ్‌లో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం

మిగతాది 2 లో...

# చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మూడు రోజుల పోలీస్ కస్టడీ

**ఆంధ్ర ప్రదేశ్ , అమరావతి :** మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో మరింత లోతైన విచారణ కోసం ఆయన్ను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అప్పగిస్తూ న్యాయస్థానం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే కేసులో నిందితుడిగా ఉన్న ఆయన కుమారుడు మోహిత్ రెడ్డి దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. మద్యం కేసులో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు మరో నిందితుడు వెంకటేశ్ నాయుడుని మూడు రోజుల పాటు విచారించేందుకు పోలీసులకు ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. జులై 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య వీరిని పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇటీవల సిట్ అధికారులు వీరిద్దరినీ అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జులై 1 వరకు రిమాండ్ విధించిన సంగతి తెలిసిందే. ఆ గడువు ముగియనుండటంతో పోలీసులు కస్టడీ కోరుతూ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు అంగీకరించింది. మరోవైపు ఈ కేసులో 39వ నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డి, తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు తిరస్కరించింది. తండ్రికి పోలీస్ కస్టడీ ఖరారవడం, కుమారుడికి బెయిల్ నిరాకరణ కావడంతో ఈ కేసులో చెవిరెడ్డి కుటుంబానికి న్యాయస్థానంలో ఊరట లభించలేదు. సిట్ అధికారుల కస్టడీలో విచారణ పూర్తయితే ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## జాతీయ క్రీడల విజేతలకు ఏపీ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు

**ఆంధ్ర ప్రదేశ్ , అమరావతి :** రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన 38వ జాతీయ క్రీడా పోటీల్లో సత్తా చాటి పతకాలు సాధించిన రాష్ట్ర క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది. ఈ మేరకు మొత్తం రూ.91.75 లక్షల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన 15 మంది ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు ఈ నగదు బహుమతి అందనుంది. రాష్ట్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సంయుక్తంగా ఈ నిధులను మంజూరు చేశాయి. క్రీడాకారులలో స్ఫూర్తిని నింపడంతో పాటు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. గత కొంతకాలంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న విషయం తెలిసిందే. జాతీయ, అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా యువతను క్రీడల వైపు ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. తాజాగా ప్రకటించిన ఈ నజరానాతో క్రీడాకారుల్లో నూతనోత్సాహం వెల్లివిరుస్తోంది.

## ఊరుకునే ప్రసక్తే లేదు'



పిచ్చి వేషాలు మానేయాలని, లేకపోతే భారీ ఉద్యమాన్ని చేపడతామని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఈ కూల్చివేతలు పేదల హక్కులను ఉల్లంఘించడమేనని వెంటనే వాటిని నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### హైడ్రా కూల్చివేతలు ఉద్రిక్తం..

నగర పరిధిలోని మాదాపూర్ సున్నం చెరువులో హైడ్రా ఆక్రమణల తొలగింపు చేపట్టింది. ఈ కూల్చివేతలను స్థానిక ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అడ్డుకున్నారు. హైడ్రా కూల్చివేతలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వాటిని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మొత్తం 32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సున్నం చెరువులో భారీ ఎత్తున ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన గుడిసెలను హైడ్రా కూల్చివేసింది. అంతేకాకుండా చెరువు సమీపంలో అక్రమంగా ఏర్పాటు చేసిన బోరు మోటార్లను తొలగించారు. చెరువు పరిధిలోని భూగర్భ జలాలను వినియోగించవద్దని హైడ్రా హెచ్చరించింది. అక్రమంగా నీటిని తరలిస్తున్న పలు వాటర్ ట్యాంకర్లను కూడా సీజ్ చేశారు. ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జోక్యం చేసుకుని కూల్చివేతలను అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారితీసింది. స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కూల్చివేతలను నిలిపివేయాలని ఆయన అధికారులను కోరారు.

## తెలంగాణ జాగృతి ఒత్తిడికి ప్రభుత్వం దిగొచ్చింది


**ఆకాంక్ష :** భద్రాచలం పట్టణాన్ని ఆనుకుని ఉన్న ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరడం, ఈ గ్రామ ప్రజలు, తెలంగాణ జాగృతి సాధించిన విజయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ట్వీట్ చేశారు. ఆ ఐదు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సుదీర్ఘ సమస్యకు తాత్కాలిక పరిష్కారం దొరికిందని అన్నారు. ఐదు గ్రామాల ప్రజలు విద్య, వైద్యం సహా ఇతర అవసరాల కోసం నిత్య నరకం అనుభవిస్తున్నారని.. వారి దుస్థితిపై తెలంగాణ జాగృతి ఈనెల 20న 'పోలవరం – తెలంగాణపై జలఖడ్గం' పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటంతోనే రాష్ట్ర ప్రభుత్వంలో కదలిక వచ్చిందని చెప్పారు. ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేసే వరకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కవిత డిమాండ్ చేశారు. కాగా, ఐదు గ్రామాల వివాదం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలోనే మొదలైంది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కేంద్రంలోని నాటి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను (అవిభక్త ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని సెక్షన్ 89 ద్వారా) ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. పోలవరం ప్రాజెక్టు ఏపీలో ఉంది కాబట్టి.. ముంపు గ్రామాలు కూడా ఆ రాష్ట్రంలోనే ఉండాలని వాటిని ఏపీలో కలిపారు. ఈ ఆర్డినెన్స్ కారణంగా భద్రాచలం పట్టణానికి పక్కనే ఉన్న ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తమ పట్టణం, గుండాల అనే ఐదు గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌లో విలీనమయ్యాయి. అంతేకాకుండా, భద్రాచలం శ్రీ సీతారాములవారి దేవాలయానికి చెందిన కొంత భూభాగం కూడా ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్లిపోయింది. ఈ ఐదు గ్రామాలు భద్రాచలం పట్టణానికి అత్యంత సమీపంలో, కొన్నిచోట్ల పట్టణంలో అంతర్భాగంగానే ఉన్నాయి. ఏపీలో విలీనం కావడం వల్ల ఈ గ్రామ ప్రజలు విద్య, వైద్యం, రవాణా, ఇతర దైనందిన అవసరాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారికి తెలంగాణ భూభాగంలోనే ఉన్న భద్రాచలం పట్టణం అన్ని విధాలా అందుబాటులో ఉండగా.. పరిపాలనా పరంగా ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లడంతో అనేక సమస్యలు తలెత్తున్నాయి. ఈ ఐదు గ్రామాల ప్రజల గోడును వివరిస్తూ.. తెలంగాణ జాగృతి ఈ నెల 20న 'పోలవరం – తెలంగాణపై జలఖడ్గం' పేరుతో ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని బలంగా డిమాండ్ చేసింది. ఈ పరిణామాలు, అక్కడి ప్రజల డిమాండ్ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అంశాన్ని పక్కన పెట్టారనే విమర్శలు ఉన్నప్పటికీ.. ఇప్పుడు స్పందించడం సానుకూల పరిణామంగా భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు లేఖ రాసి.. ఈ ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని కోరింది. ఈ వినతిని ఐదు గ్రామాల ప్రజలు, తెలంగాణ జాగృతి చేస్తున్న కృషికి దక్కిన విజయంగా తెలంగాణ జాగృతి పేర్కొంది. ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేసే వరకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తోంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లయితే.. భద్రాచలం ప్రజల దశాబ్దాల సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

# ఏపీకి కేంద్రం షాక్.. బనకచర్లకు నో పర్మిషన్



పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుపై పలు అభ్యంతరాలు వచ్చాయన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ తీర్పును పరిశీలించాలని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు కావాల్సిన పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించాల్సిన అవసరం ఉందని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. 1983లో గోదావరి ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తున్నారని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టు లో నీటి నిల్వపై కేంద్ర ప్రభుత్వంతో అధ్యయనం చేయించడం సహా, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన అనుమతులు, పర్యావరణంపై ఏ మేరకు ప్రభావం పడుతుందనే దానిపై అంచనా వేసిన తర్వాతే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడానికి అవకాశం ఉంటుందని కమిటీ వెల్లడించింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల ఇవ్వలేమన్న కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. ఏపీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది. బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలపై కేంద్ర జలసంఘం సాయంతో వరద నీటి లభ్యతపై అధ్యయనం చేయాలని సూచించింది. అలాగే గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రైబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. అలాగే ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల పంపిణీపై సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతి తీసుకోవాలని తెలిపింది. మరోవైపు సముద్రంలో వృథాగా కలిసే గోదావరి వరద జలాలను రాయలసీమకు మళ్లించి.. రాయలసీమను సస్యశ్యామలం చేయాలని ఏపీ ప్రభుత్వం భావించింది. గోదావరి నుంచి 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని.. ఇందులో 200 టీఎంసీల నీటిని బనకచర్ల ప్రాజెక్టు ద్వారా ఉపయోగించుకుంటే రాయలసీమకు మేలు కలుగుతుందని సీఎం చంద్రబాబు పదే పదే చెప్తున్నారు. సముద్రంలో వృథాగా కలిసే మిగులు జలాలను రెండు రాష్ట్రాలూ ఉపయోగించుకోవాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే రూ. 80,000 కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాలికలు రచించింది. అయితే, తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. గోదావరి నీటి వివాదాల ట్రైబ్యునల్, పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా బనకచర్ల ప్రాజెక్టును చేపడుతున్నారని.. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగిస్తుందని అభ్యంతరం తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ.. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించింది.

# టీటీడీ కీలక నిర్ణయం..ప్రత్యేక యాప్



యాప్ రూపొందించాలని నిర్ణయించింది. నెల రోజుల్లో ప్రత్యేక అప్లికేషన్ రూపొందించనున్నట్లు టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం వృత్తి నైపుణ్య శ్రీవారి సేవపై వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణులను శ్రీవారి సేవ కోసం ఉపయోగించుకోనున్నట్లు టీటీడీ ఏఈవో వెల్లడించారు. టీటీడీలోని 10 ముఖ్యమైన విభాగాల్లో వృత్తి నిపుణులైన శ్రీవారి సేవకుల సేవలను ఉపయోగించుకోనున్నట్లు తెలిపారు. టీటీడీలోని సాంకేతిక విభాగాల్లోనూ సాంకేతిక నిపుణుల సేవలను ఉపయోగించుకుంటామని వివరించారు. ప్రతి విభాగంలోనూ అవసరం మేరకు నిపుణులైన శ్రీవారి సేవకుల సేవలను ఉపయోగించుకోనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకోవటం ద్వారా టీటీడీ వ్యవస్థను మెరుగుపరుస్తామని వివరించారు. తొలుత ప్రయోగాత్మకంగా ఈ విధానం అమలు చేసి.. ఆ తర్వాత పూర్తిస్థాయిలో అమలు చేస్తామని టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి తెలిపారు.

### శ్రీనివాసమంగాపురంలో సాక్షాత్కార వైభవోత్సవాలు

మరోవైపు శ్రీనివాసమంగాపురంలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హనుమంత వాహనంపై స్వామి వారు విహరిస్తారు. బుధవారం గరుడ వాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జులై మూడో తేదీన పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు. సాక్షాత్కార వైభవోత్సవాల సందర్భంగా టీటీడీ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతోంది


# ఆ ప్రాంతాలకు స్పెషల్ బస్సులు

అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తోన్న డిజిటల్ పేమెంట్స్ అమలును పరిశీలించారు. గత మూడు నెలలుగా తమ బస్సుల్లో %నాఖీజూ%ను ఆర్టీసీ అమలు చేస్తోందని, ప్రతి రోజు సగటున 20 శాతం మంది ఈ సదుపాయాన్ని వినియోగించు కుంటున్నారని ఆయన తెలిపారు. త్వరలోనే అన్ని బస్సుల్లోనూ ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువస్తామని, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీలో ఆధునిక సంస్కరణలను ప్రవేశపెడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం ఆర్టీసీకి ఆర్థికంగా ఎంతో మేలు చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ పథకంలో భాగంగా ఇప్పటివరకు 191 కోట్ల జీరో టిక్కెట్లను ఆర్టీసీ జారీ చేసిందని, తద్వారా రూ. 6300 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వివరించారు. ఈ పథకం ద్వారా ప్రయాణీకుల సంఖ్య పెరిగి ఆర్టీసీకి అదనపు ఆదాయం సమకూరుతోందని, ఇది సంస్థ ఆర్థిక స్థితిని మెరుగుపరుస్తుందని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. రవాణా శాఖ చెక్‌పోస్టుల మూసివేత అంశం కేంద్రం ప్రతిపాదనలో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీని తీసుకొచ్చిందని రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో మార్పులు



తీసుకొస్తున్నామని చెప్పారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా అమలు చేసేలా మార్పులు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీలో అనేక సంస్కరణలు, ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ, పాత బకాయిలు చెల్లిస్తున్నామని, నూతన నియామకాలు చేపట్టి, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని మంత్రి వివరించారు. భవిష్యత్తులోనూ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి, ఆర్టీసీని మరింత లాభసాటిగా మార్చడానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

# ప్రధాని మోదీ విదేశీ పర్యటన



**అమరావతి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరో విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. జులై 2వ తేదీ నుంచి ఎనిమిది రోజుల పాటు రెండు ఖండాల్లోని ఐదు దేశాల్లో ఆయన పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాలను సందర్శిస్తారు. బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనడంతో పాటు, గ్లోబల్ సౌత్‌లోని కీలక దేశాలతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసుకోవడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది.

### దశాబ్దాల తర్వాత కీలక దేశాల్లో పర్యటన

విదేశాంగ శాఖ ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని మోదీ తన పర్యటనను జులై 2న ఆఫ్రికా దేశం ఘనాతో ప్రారంభిస్తారు. జులై 3 వరకు అక్కడే ఉంటారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని ఘనాలో పర్యటించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆర్థికం, ఇంధనం, రక్షణ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడంపై చర్చిస్తారు. అనంతరం జులై 3, 4 తేదీల్లో కరేబియన్ దేశమైన ట్రినిడాడ్ అండ్ టొబాగోలో పర్యటిస్తారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం కూడా ఇదే ప్రథమం.

### అర్జెంటీనాతో వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చలు

అక్కడి నుంచి ప్రధాని నేరుగా దక్షిణ అమెరికాలోని అర్జెంటీనాకు వెళ్తారు. జులై 4, 5 తేదీల్లో ఆ దేశంలో పర్యటిస్తారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో మోదీ విస్తృతంగా చర్చిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు నేతలు దృష్టి సారిస్తారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

### బ్రిక్స్ సదస్సులో కీలకోపన్యాసం

అర్జెంటీనా పర్యటన ముగిశాక, ప్రధాని మోదీ జులై 5 నుంచి 8వ తేదీ వరకు బ్రెజిల్‌లో పర్యటిస్తారు. రియో డి జనీరో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొంటారు. ఈ సదస్సులో ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సు వినియోగం, వాతావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. సదస్సు సందర్భంగా పలు దేశాధినేతలతో కూడా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. చివరగా, జులై 9న నమీబియాకు చేరుకుని ఆ దేశంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ప్రధాని నమీబియా పార్లమెంటులో ప్రసంగించే అవకాశం కూడా ఉందని సమాచారం.

# మంథని టౌన్‌లో బోక్కల వాగుపై హై లెవల్ వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన



**మంథని : (ఆకాంక్ష న్యూస్):** మంథని పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రతిపాదిత హై లెవల్ వంతెన నిర్మాణానికి సంబంధించి అధికారుల బృందం శనివారం స్థల పరిశీలన చేపట్టింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని బోయినపేట%-%గంగాపురి మధ్య బోక్కల వాగుపై ఈ వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు.ఇప్పటివరకు ఈ వంతెన నిర్మాణం కూచిరాజ్‌పల్లి వద్ద ప్రతిపాదించగా, స్థానికుల సూచన మేరకు నిర్మాణ స్థలాన్ని మారుస్తూ శ్రీధర్ బాబు ఆదేశించిన నేపథ్యంలో, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (ఆర్ అండ్ బి) ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇంజినీర్ బలరామయ్య స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 9.6 కిలోమీటర్ల పొడవు కలిగిన శ్రీపాద్ ఫోర్లేన్ బైపాస్ రహదారికి అనుసంధానంగా రూ.160 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా కొత్త స్థలాన్ని పరిశీలించి, త్వరలో పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో ఏఈఈ నిఖిల్, అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచె, పోలు శివ, ఉప్పట్ల శ్రీనివాస్, నక్క శంకర్, ఎం. సురేందర్ రెడ్డి, గుండ రాజు, పర్శవేన మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ కూతురు.. పూర్ణచందర్‌పై సంచలన ఆరోపణలు

## తనతో కూడా అతను అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపణ



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** తెలుగు యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ ఆత్మహత్య కేసు యావత్ రాష్ట్రాన్ని కుదిపేసింది. ఈ కేసులో నిందితుడు పూర్ణచందర్‌ను ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. స్వేచ్ఛ కూతురు.. పూర్ణచందర్‌పై సంచలన ఆరోపణలు చేసింది. తన తన తల్లి సూసైడ్‌కు కారణమైన పూర్ణచందర్‌ను చంపేయాలని ఆయన చిన్నారి డిమాండ్ చేసింది. అంతేకాక తనతో కూడా అతను అసభ్యంగా ప్రవర్తించాడని ఆరోపణ చేసింది.అయితే తాజాగా పూర్ణచందర్ భార్య స్వప్న మీడియా ముందుకు వచ్చారు. తన భర్తపై స్వేచ్ఛ కూతురు తన భర్తపై వేసిన నిందులు విని తట్టుకోలేకోపోయానని ఆమె అన్నారు. స్వేచ్ఛ కూతురిని పూర్ణచందర్ సొంత కూతురిలా చూసుకున్నారని ఆమె తెలిపారు. స్వేచ్ఛ పూర్ణను బ్లాక్‌మెయిల్ చేసిందని.. తనను కూడా చాలా టార్చర్ పెట్టిందని పేర్కొన్నారు. స్వేచ్ఛ కూతురితో అలా ఎవరు చెప్పిస్తున్నారో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన భర్త చెడ్డవాడు కాదని.. న్యాయస్థానంపై తనకు నమ్మకం ఉందని ఆమె అన్నారు.

# మణిపూర్ లో కారుపై గుర్తు తెలియని దుండగులు కాల్పులు నలుగురు మృతి



**మణిపూర్(ఆకాంక్ష న్యూస్)** మణిపూర్ చురాచాంద్ జిల్లా మాంగ్‌జంగ్ గ్రామంలో సోమవారం గుర్తు తెలియని దుండగులు కారుపై కాల్పులు జరపడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో జరిగిందని పోలీసులు చెప్పారు. చురాచాంద్‌పూర్ పట్టణానికి ఏడు కిమీ దూరంలో మాంగ్‌జంగ్ గ్రామం ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం దుండగులు పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్పులు జరిపారని అధికారులు తెలిపారు. మృతులు థెంఖోథాంగ్ హావోకిప్ అలియాస్ థాపి (48), సెయిఖోగిన్ (34)లెంగొహావో (35), ఫల్‌హింగ్ (72) గా గుర్తించారు. సంఘటన ప్రదేశం నుంచి 12 ఖాళీ తూటాలను సేకరించారు. ఈ దాడికి బాధ్యులమంటూ ఇంతవరకు ఎవరూ వెల్లడించలేదు. పోలీసులు, అదనపు భద్రతా బలగాలు ఆ ప్రదేశానికి వెళ్లి దర్యాప్తు చేపట్టాయి.

# జూరాల 14 గేట్లు ఎత్తివేత



**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** జూరాల ప్రాజెక్టుకు వరద ఉద్ధృతి పెరుగుతోంది. సోమవారం సాయంత్రం వరద ఉద్ధృతిని దృష్టిలో పెట్టుకుని అధికారులు 14 గేట్లు ఎత్తివేశారు. జూరాల ఇన్‌ఫ్లో లక్షా 26 వేల క్యూసెక్కులు కాగా, ఔట్‌ఫ్లో 1,20,185 క్యూసెక్కులకు చేరుకుంది. జూరాల పూర్తి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా, ప్రస్తుతం 317.360 మీటర్లకు చేరుకుంది. జూరాల పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టిఎంసిలు కాగా%ౌ% ప్రస్తుతం 7.389 టిఎంసిలకు చేరుకుంది.

# పంచాయతీ కో ఆప్షన్ మెంబర్ గా టాస్కా సభ్యుడిని తీసుకోవాలి

## కాచారం సమావేశం లో ప్రభుత్వాన్ని కోరిన జిల్లా టాస్కా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట వెంకటేశం

### స్థానిక యాదగిరిగుట్ట దేవస్థానం లో వృద్ధులకు ఉచిత దర్శనం కల్పించాలని మండల అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య డిమాండ్



**యాదగిరిగుట్ట(ఆకాంక్ష న్యూస్) :** వయోజనులకు అండగా టాస్కా ( తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్) నిలబడుతుందని, న్యాయం జరిగే వరకు పోరాడుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా టాస్కా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట్ల వెంకటేశం పునరుద్ఘాటించారు. యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తొలుత మండల టాస్కా ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి గ్రామ వయోజనులకు స్వాగతం పలికారు. చట్టం ద్వారా వయోజనులకు చేకూరి న రక్షణ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రయోజనాలు తదితర అనేక అంశాలపై ఎర్రగుంట్ల వెంకటేశం సుదీర్ఘంగా ప్రసంగించారు. వృద్ధాప్యం లో ఒంటరి తనానికి లోనుకావద్దని, గ్రామం లో వయోజనులు సంఘటితంగా వుంటే సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయన్నారు. ఉన్న ఆస్తులు పిల్లల పేరు మీద రాసేసి తర్వాత ఇబ్బందులకు గురి కావద్దని, చరమాంకంలో వీలునామా రాసి జాగ్రత్తలు పడవచ్చునని ఆయన సూచించారు. జిల్లాలో 425 కేసులలో వయోజనులకు టాస్కా అండగా నిలిచి ఎలా న్యాయం కోసం పోరాడిందో అనేక సంఘటనలను ఆయన వివరించారు. ప్రతి పంచాయతీ పాలక వర్గంలో కో ఆప్షన్ సభ్యుడుగా టాస్కా సభ్యుడిని తీసుకోవాలని, తద్వారా గ్రామ వయోజనులకు స్థానికంగా సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాలతో టాస్కా కు ఎలాంటి సంబంధం లేదని, ఇది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని ఆయన స్పష్టం చేశారు.మండల టాస్కా అధ్యక్షుడు ముడుంబై జయమోహనా చార్య మాట్లాడుతూ రాష్ట్రంలో 70 లక్షలకు పైగా ఉన్న వయోజనుల కోసం ప్రత్యేక పథకాలు రూపొందించాలని కోరారు.వృద్ధులకు ప్రత్యేకంగా ఆశ్రమాలు, ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని, స్థానిక శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం సాయంత్రం ఒకగంట చొప్పున వృద్ధులకు ఉచిత దర్శనం కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా దాదాపు వందమందికి పైగా పాల్గొన్న వయోజనులు ఒకటిరెండు రోజుల్లో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకుంటామని ప్రకటించారు. ఈ సమావేశంలో జిల్లా టాస్కా సంయుక్త కార్యదర్శి బండారు బిక్షపతి, భువనగిరి మండల అధ్యక్షుడు పి రోమన్ తోపాటు జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ రాగి సహదేవ్, మండల కమిటీ నాయకులు నూకల సుధాకర్ రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్, గౌడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికే ఆదర్శమైన గురుకులాలు రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం



### బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శ

**హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) :** బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శమైన గురుకులాలు, రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతుండటం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరి లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నదని ఆరోపించారు. రేవంత్ పాలనలో గురుకుల పాఠశాలలు, కళాశాలల పరిస్థితి రోజురోజుకు దిగజారుతుండటం శోచనీయమని వెల్లడించారు. జనవరి నుంచి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించక పోవడంతో కోడిగుడ్లు, మాంసం, అరటి పండ్ల సరఫరా నిలిచిపోయాయని చెప్పారు. బకాయిలు చెల్లించకుంటే జులై 1 నుంచి అన్ని రకాల ఆహార పదార్థాలు, ఇతర సామాగ్రి సరఫరాను నిలిపేస్తామని హెచ్చరించే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు.మరోవైపు 13 నెలలుగా రూ.450 కోట్లకుపైగా అద్దె బకాయిలు చెల్లించక భవనాల యజమానులు తాళాలు వేస్తున్న దుస్థితి నెలకొన్నదని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు అవుతున్నా ఇప్పటికీ యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు, స్కూల్ బ్యాగులు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో యూనిఫామ్ ఇవ్వకపోవడంతో పిల్లలు పాత, చినిగిపోయిన దుస్తులు వేసుకుంటున్నారని తెలిపారు. పదేండ్లలో అద్భుతంగా నడిచిన గురుకులాల వ్యవస్థ, రేవంత్ పాలనలో కుదేలవుతుండటం దురదృష్టకరమన్నారు.దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలబెట్టాలని, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద పిల్లల భవిష్యత్తును కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు బకాయిలు వెంటనే చెల్లించాలని తెలిపారు. ఆహార పదార్థాలు, ఇతర సామగ్రి సరఫరా అంతరాయం లేకుండా చూడాలన్నారు. యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగులు.. తక్షణమే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

# షరతులకు రెండు దేశాలూ ఓకే..

## జులై 8 నాటికి భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ప్రకటన..!

**న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) :** ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్న భారత్–అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని జులై 8 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒప్పందానికి సంబంధించిన అన్ని నిబంధనలను ఇరుపక్షాలూ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాలపై అదనపు సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అదనపు సుంకాలకు గడువు జులై 8 వరకూ నిర్ణయించారు. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు.దీంతో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, అదనపు సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని భారత్ గత కొంతకాలంగా అగ్రరాజ్యాన్ని కోరుతోంది. అదే సమయంలో కొన్నింటిపై సుంకాల భారాన్ని తగ్గించాలని అమెరికా కూడా భారత్‌కు విజ్ఞప్తి చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవలే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. రెండు దేశాలు పరస్పరం లాభదాయకమైన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ చర్చలు తాజాగా ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది.మరోవైపు ఇప్పటికే చైనాతో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవలే ప్రకటించారు. దీనిని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, తాను ఆమోదించవలసి ఉందని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు లండన్‌లో రెండు రోజులపాటు జరిపిన చర్చలు ముగిసిన అనంతరం ఆయన ఈ పోస్ట్ చేశారు. ఫుల్ మేగ్నెట్స్, అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్‌ను చైనా ఎగుమతి చేస్తుందని చెప్పారు. చైనా విద్యార్థులు అమెరికాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదువుకోవచ్చునని, అది తనకు సంతోషకరమని తెలిపారు.కాగా, భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది.



# గుట్ట అన్నదాన పథకానికి 25 లక్షల విరాళం

**యాదగిరిగుట్ట (ఆకాంక్ష న్యూస్) :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం శాశ్వత నిత్య అన్నదాన పథకానికి భారీ స్పందన లభిస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగా తీర్చిదిద్దేందుకు కార్యనిర్వహణాధికారి ఎస్ వెంకట్రావు చేస్తున్న కృషికి మంచి స్పందన లభిస్తోంది. హైద్రాబాద్ కొండాపూర్ కు చెందిన భూపతిరాజు సూర్యనారాయణరాజు వారి మనవడు అనంత్ ఇషాన్ పేరున శ్రీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన పథకానికి 25 లక్షల రూపాయల విరాళం చెక్కును కార్యనిర్వహణాధికారి ఎస్ వెంకట్రావు కు అందజేశారు. విరాళాల దాతలను ప్రోత్సహించేందుకు దేవస్థానం ప్రత్యేక పథకాలు రూపొందించాలని, తద్వారా భక్తులకు మరిన్ని సౌకర్యాలు సమకూరుతాయని, దేవస్థానం త్వరితగతిన మరింత అభివృద్ధి చెందుతుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.



# అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఉండాలి:మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం



**విజయవాడ, ఆకాంక్ష :** స్విమ్మింగ్ పూల్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గాంధీనగర్ స్విమ్మింగ్ పూల్, ధర్నాచౌక్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతీయ శ్రేయస్థాయి స్విమ్మింగ్ పోటీలు జరుగుతున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ నిర్వహించాలని, స్విమ్మింగ్ పూల్ లో వచ్చే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, షవర్, జిమ్, మరుగుదొడ్ల నిర్వహణ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని, ఏమైనా మరమ్మతులు ఉన్న చో వెంటనే స్పందించి సత్వరముగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్విమ్మింగ్ పూల్ ఆవరణ పరిశుభ్రం గా ఉంచాలని, పూల్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించెందుకు మొక్కలను పెంచాలని అన్నారు. పోటీలు జరుగుతున్న సమయంలో ప్రేక్షకులు వీక్షించేందుకు గ్యాలరీలు అభివృద్ధి చేయాలని అన్నారు.ధర్నా చౌక్ లో ఉన్న అన్న క్యాంటీన్ లో పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తూ ఎటువంటి మరమ్మత్తులో ఉన్న వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. మిషన్ ద్వారా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధాన రహదారులలో మెషిన్ల తరచుగా పారిశుధ్య నిర్వహణ జరిపించాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ కృష్ణ నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి. సత్యనారాయణ, పి. సత్యకుమారి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడి) పి. వెంకట నారాయణ, డి. యఫ్. ఒ మాల్యాద్రి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, తదితర్లు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ,ఉలవపాడు మండలం, కరేడు రైతుల భూములను కాపాడుకోవటం రైతాంగం యొక్క ప్రజాస్వామిక హక్కు!

## మన్నవ హరిప్రసాద్, సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్ పొలిట్ బ్యూరో సభ్యుడు



**ఆకాంక్ష** కరేడు భూముల రక్షణ కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులు , నాయకుల పై పోలీసుల దమనకాండను ఖండిస్తున్నాము . వారి భూముల రక్షణ కోసమై ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయటమనేది రైతాంగం యొక్క ప్రాథమిక ప్రజాస్వామ్య జీవించే హక్కు. తర తరాలపాటు ఆ భూములపై జీవిస్తున్న రైతులు భూములు ఇవ్వాలా ?లేదా ?అనేది వారి హక్కు. రైతుల యొక్క భూములను కారు చౌకగా , బలవంతముగా బహుళజాతి కంపెనీలకు అప్పజెప్పటం అధికారంలో ఉన్న పాలకవర్గ పార్టీలకు నిత్యకృత్యమైంది. రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల దేవాదాయ, ధర్మదాయ భూములు, 1973 వ్యవసాయ భూపరిమితి సీలింగ్ చట్టం ప్రకారం తేలిన మిగులు భూములు పేదలకు నేటికీ పంచలేదు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలం, కరేడు గ్రామానికి చెందిన వెయ్యి ఎకరాల ఉలవపాడు మామిడి తోటలతో సహా, తరతరాలుగా వచ్చిన 8348 ఎకరాల పంట పొలాలను "ఇండోసోలార్ పివీ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ" సంస్థకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కేటాయించడాన్ని రద్దు చేయవలసిందిగా కోరుతున్నాం . కందుకూరు నుండి గెలిచిన శాసనసభ్యుడు ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవాలి. అలాకాకుండా రైతాంగానికి వ్యతిరేకంగా స్థానిక శాసనసభ్యులు నడుచుకోవటం అన్యాయమైనది. భూ సేకరణకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రభుత్వ ఉత్తర్వు జారీ చేయడాన్ని సిపిఐ (ఎమ్.ఎల్) రెడ్ స్టార్ స్టార్ ఖండిస్తున్నది.శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కరేడు గ్రామ రైతులపై అమానుషంగా పోలీసులు జులుం ను ప్రదర్శించడాన్ని ఖండిస్తున్నాము. పంటలు పండే వ్యవసాయ భూములను సేకరించటాన్ని రైతాంగము ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను వెంటనే ఆపాలని, ప్రభుత్వం ఇచ్చిన జీవోను వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాం. రైతులు,రైతు సంఘాలు, ప్రజలు, ప్రజానాయకులు, ప్రజాస్వామిక వాదులు, భూసేకరణ ప్రక్రియ ను ఆపమని ప్రభుత్వాన్ని కోరుతున్నారని విజ్ఞప్తి చేస్తున్నాం. శాంతియుతంగా రాస్తారోకో చేస్తున్న రైతులు పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం. అరెస్టు చేసిన వారినందరినీ విడుదల చేయాలని కోరుతున్నాం.

**ఇట్లు**
**మన్నవ హరిప్రసాద్, పోలీస్ బ్యూరో సభ్యుడు సిపిఐ (ఎం.ఎల్) రెడ్ స్టార్**

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి నడుం బిగిద్దాం కొత్తపేట డీఎస్పీ మురళీమోహన్

**ఆకాంక్ష -కొత్తపేట:** మహిళల భద్రత కు శక్తి యాప్ ఎంతగానో దోహదపడుతుందని డియస్పి మురళీ మోహన్ అన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యక్షతన జరిగిన శక్తి యాప్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డియస్పి సుంకర మురళీమోహన్ హాజరయ్యారు. ఈసందర్భంగా డియస్పి మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగం రోడ్డు భద్రత ,మహిళల రక్షణపై అవగాహన కల్పించి సదస్సు నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, కుటుంబాలకు, సమాజానికీ తీవ్రంగా నష్టం కలిగిస్తోంది. 15-30 ఏళ్ల వయస్సు గల యువత గంజాయి, మాదక ద్రవ్యాల బారిన పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటికి బానిసలుగా మారిన వారు మానసికంగా క్షీణించి నేరప్రవర్తనల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. అందువల్ల యువతను ఈ దిశగా వెళ్లకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి" అని తెలిపారు.శక్తి యాప్ ను మహిళల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, అత్యవసర పరిస్థితుల్లో ఇది ఎంతో ఉపయుక్తంగా మారుతుందన్నారు. అలాగే మీ పరిసరాల్లో డ్రగ్స్ వినియోగం లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే వెంటనే పోలీసులకు లేదా 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.రోడ్డు భద్రతను పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని మాదక ద్రవ్య రహిత




సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని డీఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రావులపాలెం రూరల్ సి సిహెచ్ విద్యాసాగర్,ఎస్సై జి సురేంద్ర, కామర్స్ హెచ్ ఓడి డా. కె సత్యనారాయణ, మాథ్స్ హెఓడి డా.డి సిహచ్ పాపారావు, ఇంగ్లీషు హెచ్ఓడి సిహచ్ నాగరాణి,పి సాయి క్రృష్ణ, ఎన్ హేమలత,పి ప్రసన్న జ్యోతి మహిళా కానిస్టేబుళ్లు,పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం

## ఉపకరణాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



**ఆకాంక్ష -రావులపాలెం :** దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేదోడు అందిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అలింకో ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకణాలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 436 మంది దివ్యాంగులకు సుమారు రూ 68 లక్షలతో 630 కృత్రిమ ఉపకరణాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ ఆలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుం దన్నారు. ఆర్థోపెడిక్, దృష్టి, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు. వికలాంగుల రక్షణతో పాటు ఆసుపత్రులు, ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతను అందిస్తుందన్నారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు వికలాంగులకు తగిన శిక్షణ ఇస్తుందని, గత ఏడాది నవంబర్ లో ఆలింకో సంస్థ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి దివ్యాంగుల్లో లోపాలను శాస్త్రీయపరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. కృత్రిమ అవయవాల పంపిణీకై జిల్లాకు రూ.4 కోట్లు సంస్థ కేటాయించిందని తెలిపారు. ఇందులో కొత్తపేట నియోజకవర్గానికి రూ.68 లక్షలు (రూ.68,21,953) వెచ్చించినట్లు వివరించారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 101, ట్రై సైకిళ్లు 59, వీల్ చైర్లు 69, నడక కర్రలు 65 తో సహా మొత్తం 630 పరికరాలు ఈ కార్యక్రమంలో 417 దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, అనపర్తి నియోజకవర్గ తెదేపా పరిశీలకులు ఆకుల రామకృష్ణ, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ నాలుగు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నపాటి వర్షానికే నీటమునుగుతున్న దారులు

## పట్టించుకొని పలివెల గ్రామపంచాయతీ కార్యదర్శి.



**(ఆకాంక్ష - కొత్తపేట)** కొత్తపేట మండలం పలివెల గ్రామ చివారు పూజారిపాలెం గ్రామం ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాల్లో ముందువరసలో ఈ గ్రామం ఉంటుంది. ఇక్కడ 450 కుటుంబాలు నివాసముంటున్న ఈ గ్రామానికి ప్రత్యేక పంచాయతీ లేకపోవడంతో గ్రామంలో ప్రతీ చిన్న సమస్య పై పలివెల గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి గ్రామ కార్యదర్శికి మోరపెట్టుకోవాల్సిందే, ఎన్నో సార్లు గ్రామ సమస్యలపై విన్నవించినప్పటికి సమస్య పరిష్కరానికి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. దీనితో గ్రామస్తులు మా గ్రామానికి ప్రత్యేకంగా పంచాయతీ ఉంటే ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని, గ్రామంలో అక్కడక్కడా సిమెంట్ రోడ్డులు వేసినప్పటికి డ్రైనేజీ కట్టడం మరిచారు. చిన్నపాటి వర్షం పడితే చాలు రోడ్డుపై నీళ్లు నిల్వ ఉండి ఎటూ పోకుండా బురద బురద గా మారుతుంది. నీరు ప్రక్కకు వెళ్లేందుకు వీలుగా ప్రక్కన చిన్న గాడి త్రవ్వించమని పంచాయతీ కార్యదర్శి కి చెబుతున్నప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, దోమలు, పురుగులు, విష సర్పాలు ఇళ్లలోకి వస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పిర్యాదులలో కొత్తపేట మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పిర్యాదు చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజలు వ్యాధుల బారిన పడకముందే సమస్యను పరిష్కరించవలసిందిగా కోరుచున్నారు.

# ప్రకాశం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న కనిగిరి ఇంచార్జి దద్దాల




**(ఆకాంక్ష కనిగిరి)** ఒంగోలు పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి గారి అధ్యక్షత వహించారు.కనిగిరి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అలవి కాని హామీలతో ప్రజలను నమ్మించారని,ఇంటింటికి హామీల బాండ్లు పంపించి అధికారంలోకి వచ్చారని, కానీ ఒక్క హామీ కూడా న్యాయం చేయలేదని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.'సూపర్ సిక్స్' పేరుతో ప్రజలను మభ్యపెట్టారని మండిపడ్డారు.ఈ సందర్భంగా కూటమి పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం,అధికారంలోకి వచ్చాక మోసపూరిత పాలన సాగించడాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా రూపొందించిన "రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో" ను క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా ప్రజలకు అందించాలని, బూబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ' అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం రేకెత్తించాలని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు.

# నా పోరాటం సమానత్వం కోసమే..

- ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్యామ్యూల్ జవహర్
- జవహర్ సన్మానం సమకాలిన రాజకీయాలలో ఒక చరిత్ర ...పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**(ఆకాంక్ష -రాజమహేంద్రవరం)** దళిత జాతిలో జవహర్ ఆభరణం వంటి వ్యక్తి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ను ఎస్సీ కమీష చైర్మన్ గా నియమించడం పట్ల దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీ పందిరి హాల్లో ఎస్సీ కమీషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్, దంపతులకు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా బోయినపల్లి సుందరయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జవహర్ కు అప్పగించారని పేర్కొన్నారు. కొత్తపల్లి శామ్యూల్ జవహర్ దళితులలో ఆభరణం వంటి వ్యక్తి అని కొనియాడారు. రాజకీయాలలో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం జవహర్ అని కొనియాడారు. అట్టడుగు వర్గాల వారి అందరికీ సముచిత స్థానం కల్పించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జవహర్ కు ఎస్సీ కమిషన్ చైర్మన్ గా అవకాశం కల్పించారన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ గా ఏ ఇబ్బంది వచ్చినా కలెక్టర్ ను, ఎస్పీని సమాధానం చెప్పండి అని నిలదీసే అధికారం ఎసి కమిషన్ చైర్మన్ గా జవహర్ కు ఉందన్నారు. నూటికి నూరు శాతం దళిత వర్గాలకు సముచిత న్యాయం అందించగల వ్యక్తి జవహర్ అని అన్నారు. ఆయన మృదుస్వభావి అని, భార్య భర్తలు ఇద్దరూ టీచర్లు గా పనిచేశారన్నారు. వారి కుటుంబం ఉపాధ్యాయ వృత్తి నుంచి వచ్చింది కనుక ఎస్సీలకు సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ జవహర్ కు ఎస్సీ కమిషన్ చైర్మన్ గా పదవి రావడం ఆనందంగా ఉందన్నారు. జవహర్ మంత్రిగా ఉన్న రోజులలో తాను అసెంబ్లీ సమావేశాల్లో సమస్యలపై ఒక స్లిప్ ఇస్తే వెంటనే పరిష్కరించి తాను సమస్యలు పరిష్కరించినట్లు మరో స్లిప్పు అందజేసేవారని వివరించారు. ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించడంలో ముందుంటారన్నారు. ఎస్సీలలో మాల, మాదిగ, రెల్లి , ఇతర ఉప కులాలు వారు ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చునని సూచించారు. సన్మాన గ్రహీత ఎస్సి కమిషన్ చైర్మన్ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ మాట్లాడుతూ.. నా పోరాటం సమానత్వం కోసమేనని.. నాకు వివక్ష రూపుమాపే బాధ్యతలు అప్పగించినందుకు ముఖ్యమంత్రి



నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. సమానత్వం, సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం పనిచేస్తామని, 59 ఉప కులాలు కలిసికట్టుగా పనిచేస్తే గౌరవంగా బ్రతుకుతామని ఎస్సీ కమిషన్ చైర్మన్ శ్యామ్యూల్ జవహర్ పేర్కొన్నారు. ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు సమానత్వంతో జీవించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నాయని వాటిని సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించుకుని ఉన్నత స్థాయికి తీసుకెళ్లి విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీలలో ఉన్న అన్ని కులాలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని సూచించారు. హక్కుల కోసం పోరాటం చేయకుండా తెల్ల జెండా ఊపితే సమస్యలు పరిష్కారం కావన్నారు. తమ హక్కుల కోసం పోరాడు సాధించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఆశిష్, బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కిన నాగేంద్ర, దళిత ఐక్యవేదిక నాయకులు ధారా ఏసురత్నం, కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబురాజేంద్రప్రసాద్, ఎస్సీ , ఎస్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ అధ్యక్షుల పదవి ఆదివాసులకే ఇవ్వాలి:ఆదివాసీ జేపీసీ డిమాండ్.



**ఆకాంక్ష దేవీపట్నం మండలం,న్యూస్ రిపోర్టర్ జూన్ 30 :** అల్లూరి సీతారామరాజు జిల్లా,షెడ్యూల్డ్ ప్రాంతంలోని సొసైటీలలో అధ్యక్షులు పదవులు ఆదివాసీయేత్రులతో నియమించడం చట్ట విరుద్ధం. ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న సొసైటీలన్నిటిలోనూ అర్హత కలిగిన ఆదివాసీ రైతులతోనే అధ్యక్షులు పదవి సొసైటీలో నియమకాలు చేపట్టాలని ఆదివాసీ జేపీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.షెడ్యూల్డ్ ప్రాంతంలో నూటికి 90 శాతం భూములు కలిగి పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉన్నారన్నారు.కానీ షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా సొసైటీలో ఆదివాసీ రైతులకు డైరెక్టర్ పదవులు మాత్రమే ఇచ్చి సొసైటీ అధ్యక్షులు పదవి మాత్రం ఆదివాసీయేత్రులకు కేటాయించడం చట్ట విరుద్ధమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న సొసైటీలన్నిటిలోనూ అధ్యక్షులు పదవులన్నీ ఆదివాసి రైతులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# పాఠశాల లో తరగతులు తొలగించకండిమహప్రభో నూగు మామిడి పేరెన్స్ కమిటి ఆవేధన



**రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం ఆకాంక్ష ప్రతినిధి జూన్ 30 :** గంగవరం మండలం మోహన్ పురం పంచాయితీ నూగు మామిడి జీపీఎస్ పాఠశాల పేరెన్స్ కమిటి అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకొవడం జరిగింది మా గ్రామం లో 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు 3 వతరగతినుండి 5 వ తరగతి వరకు కుదించే విదమైన ఆలోచనలు మానుకోవాలని తల్లిదండ్రులు ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరిగింది మపిల్లలు 3 వ తరగతి చదువుతున్న గాని స్నానం చేయడం కాని బట్టలు ఉతుకొవడంగాని చేతకాదు అని అటువంటి పిల్లలను వేరే పాఠశాలల్లోకి తరలించడం న్యాయం కాదని పాఠశాల నుండి పారిపోయి వచ్చిఇంటిలొతల్లిదండ్రులు తిడతారు అనే ఉద్దేశంతో ఏ అఘాయిత్యానికి పాల్పడ్డా మద్యలో చదువు ఆపేసిన దానికి బాధ్యత అధికారులు తీసుకుంటారా అని తల్లి తండ్రులు ప్రశ్నించారు బడి వయసుతో బుద్ధిగా బడికి వెలుతున్న పిల్లలకు పాఠశాలలు మార్చి వారినిచదువుకుదూరంచేసే కన్నా బడికి వెళ్లని పిల్లలు చాలా మంది ఉన్నారు వారికి పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నం చేస్తే మంచిదని అంతేకాని తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని చక్కగా చదువుకునే మా బిడ్డలకు బలవంతపు బాధ్యతలు పెట్టవద్దని మీ ఆలోచన విధానం మార్చుకొని మా గ్రామంలో 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు యదావిధిగా కొనసాగించాలని మీరు మొండిగా మార్చాలని చూస్తే గ్రామస్తులందరం ఐ టి డి ఎ కు వచ్చి విద్యాధికారులను నిలదీస్తామని పత్రిక ప్రకటన ద్వారా అధికారులకు తెలియజేయటం జరిగింది

# రోడ్డు సౌకర్యం కల్పించండిఅనిఅడిగినందుకు అరెస్టులా సిపిఎం కార్యవర్గ సభ్యులు లోత రామారావు మండిపడ్డారు



**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జూన్ 30** అడ్డతీగల మండలం గొంటువాని పాలెం రమణయపేట రోడ్డు మార్గం లో సిపిఎం కార్యకర్తలు బైఠాయించారు దచబ్దకాలంనుండి ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న గాని ఈ రోడ్డు మాత్రం మార్పు జరగదు అని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లోత రామారావు మండిపడ్డారు ప్రజలు సౌకార్యం కోసం రోడ్లు మరమత్తులు చేయండి అని సమస్య పరిష్కారం వెదక లేక అరెస్టులు చేయడం సిగ్గు సేటని అన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిరంతర పోరాటాలు చేస్తుందని మీరు అరెస్టులు చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం అయినట్లు కాదని మీకు చిత్తశుద్ధి ఉంటే ప్రజలుపడే బాదలకు పరిష్కారమార్గం చూపాలని సవాలు విసిరారు రెండు కిలోమీటర్ల వరకు వాహనాలను ఆపటం జరిగింది తక్షణమే చర్యలు చేపట్టకపోతే తీవ్రతరం చేస్తామని అన్నారు

# సర్టిఫికెట్ వెరిఫికేషన్ తప్పనిసరి ప్రిన్సిపల్ రమణ హెచ్చరిక



**అల్లూరి జిల్లా, చింతపల్లి ఆకాంక్ష ప్రతినిధిజూన్ 30 :-** చింతపల్లి ప్రభుత్వ ఆర్ఐటీఐ కళాశాల నూతన ప్రిన్సిపల్గా ఏ. రమణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన అన్నారు. రెండో విడత ఆర్ఐటీఐ ప్రవేశాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా ఈనెల 17లోగా సమీప ప్రభుత్వ ఐటీఐలో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. వెరిఫికేషన్ చేయని అభ్యర్థుల పేర్లు మెరిట్ లిస్టులో ఉండకపోవడం వల్ల కౌన్సిలింగ్కు అర్హత కోల్పోతారని ఆయన పేర్కొన్నారు. అలాగే, సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయని అభ్యర్థులు ఈనెల 21లోగా చింతపల్లి ఐటీఐ కళాశాల వద్ద అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతో కౌన్సిలింగ్కు హాజరుకావాలని ప్రిన్సిపాల్ రమణ విజ్ఞప్తి చేశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కళాశాల సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి ఆహ్వానించారు.

# మీరుకూలుస్తారా మమ్మల్ని కూల్చమంటారా

## కోర్టు ఉత్తర్వులు పాటించడం తెలియకపోతే కూల్చే హక్కును మాకు కల్పించండి ఆదివాసి సంక్షేమ పరిషత్



**ఆకాంక్ష న్యూస్ గంగవరం మండలం జూన్ 30 :** గంగవరం మండలం చిన్న గార్లపాడు గ్రామంలో కంగాల అబ్బాయి దొర అధ్యక్షతన ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం జరిగింది (274/16) ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, కోర్టు , ప్రభుత్వాలు, ఏజెన్సీ చట్టాల ప్రకారం, ఏజెన్సీలో అక్రమ కట్టడాలు కూల్చకుండా రోడ్డు వైండింగ్ పేరుతోటి కొసరు కొసరుగా కూల్చుతూ, మరికొన్ని చోట్ల దొంగకి తాళాలు ఇచ్చినట్లు మకు మీరే జరుపుకోండి అని నాన్ ట్రైబల్స్ కే అవకాశం కల్పించడంతో నిబంధన ప్రకారం ఎక్కడ కూడా అక్రమ కట్టడాలు తొలగింపు జరగటంలేదని కావున" అధికారులారా మీరు కూలుస్తారా లేక మమ్మల్ని కూల్చమంటారా" అని అధికారులు తీరుపై ఆయన మండిపడ్డారు. గౌరవ సుప్రీంకోర్టు హైకోర్టు అలాగే ప్రభుత్వ జీవోలు ఏజెన్సీ చట్టాలు ప్రకారం ఎక్కడ కూడా ఇన్ని అడుగులు కూల్చండి ఇంతవరకు మార్కింగ్ తీసుకోవాల్సిందే అని పేర్కొనలేదని, అధికారులు కాసుల కోసం, ప్రజా ప్రతినిధులు గిరిజనయేతరుల ఓట్ల కోసం చట్ట నిబంధనలను ప్రకారం కూల్చకుండా తప్పుడు తడకలుగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. జిల్లా కలెక్టర్ కూడా రోజుకో మాట మాట్లాడటం ఆయన స్థాయికి సరికాదని మొదట్లో 50 అడుగులు 100 అడుగులు అంటూ స్టేట్మెంట్లు ఇచ్చిన కలెక్టర్ చివరికి 30 అడుగుల వరకు కులుస్తామంటూ చెప్పడం విడ్డూరంగా ఉందని అసలు ఈ కొలతలు ప్రకారం కూల్చాలని ఏ కోర్టు తీర్పు ఇచ్చిందో ఒక శాతపత్రం ద్వారా తెలియజేయాలని చేయాలని ఆయన కలెక్టర్ ని కోరారు. రాజకీయ పార్టీలు కూడా దొందుకు దొందే అన్నట్టుగా, ఒకరేమో కూల్చడం వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందని అంటారు, మరొకరేమో కూల్చడం ఆలస్యం చేస్తున్నారని,మరి కొంతమంది ఏమో కొంత మినహాయింపు ఇవ్వాలని ఇవ్వాలని మరి కొందరు ప్రజాప్రతినిధులు ఏమో అందరికీ సమానంగా కూల్చాలని స్టేట్మెంట్లు ఇవ్వడం అస్య స్పదంగా ఉందని విమర్శించారు. కోర్టు ఉత్తర్వులు పాటించని ప్రతి అధికారి కూడా భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు, ఇకపై అక్రమ కట్టడాలు కూల్చివేత ప్రక్రియ ఉద్యమం తీవ్రతరం చేయబోతున్నట్లు ఆయన తెలియజేశారు . క్షేత్రస్థాయి నుంచి ఆదివాసీలను ఐక్యం చేసి ప్రభుత్వ కార్యాలయాలు ప్రజాప్రతినిధుల కార్యాలయాలు ఇల్లు ముట్టడి కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. రోడ్డు వైండింగ్ ప్రక్రియ ఆర్ అండ్ బి అధికారులకు పంచాయతీ అధికారులకు రెవిన్యూ అధికారులకు ఒక వరంగా మారిందని అన్నారు, దీని ఆధారంగా చేసుకొని లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. మరి కొంతమంది నాన్ ట్రైబల్స్ కి, రాజకీయ నాయకులు మధ్యవర్తిత్వం వహిస్తూ మీ దుకాణాలు మీ ఇల్లు కూల్చకుండా మేము సెటిల్మెంట్ చేస్తామంటూ డబ్బులు దండుకుంటున్నారని, నాన్ ట్రైబల్స్ మిత్రులారా ఇటువంటి మోసాలను నమ్మి దయచేసి మీ డబ్బులు వృధా చేసుకోకండి, బ్రోకర్లను ఎవరిని నమ్మొద్దు ఇప్పుడు కాకపోయినా ఎప్పటికైనా కోర్టు ఆదేశాలు ప్రకారం అన్ని అక్రమ కట్టడాలు కూల్చివేయాల్సిందేనని కాబట్టి వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆయన హితవు పలికారు. ఇకనైనా మైదాన ప్రాంతాల్లో నుంచి వచ్చే గిరిజనయేతరుల వలసలు అడ్డుకట్ట వెయ్యాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకి తొలగించిన ఆక్రమణదారులందరినీ ఏజెన్సీ ప్రాంతాల నుంచి వాళ్ళ సొంత మైదాన ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే కోర్టు నిబంధనలు ప్రకారం అక్రమాలు కూల్చడం చేతకాకపోతే ఆదివాసులకే కూల్చడానికి ప్రత్యేక అధికారులు ఇవ్వాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి జోడి ప్రదీప్ కుమార్ దొర, డివిజన్ నాయకులు పీట ప్రసాదు, మండల నాయకులు జోడి ఏడుకొండల రావు దొర, కలుముల ప్రసాద్ దొర, పండు ధర, కారం సతీష్ కుమార్ దొర, పరదా శివరామకృష్ణ దొర పాల్గొన్నారు


# ఎంపిడిఓ లారా మాగ్రామాలు విజిట్ చేయండి

## కార్యాలయం కదలకుండా కూర్చోవడమేనా ఆదివాసీ చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు వెదుర్ల లచ్చి రెడ్డి సూటి ప్రశ్న



**ఆకాంక్ష రంపచోడవరం నియోజకవర్గం స్టాఫ్ రిపోర్టర్ జి బాబు రావు జూన్ 30 :** రంపచోడవరం డివిజన్ లో ఉన్నటువంటి ఎంపీడిఓలు అంటే మండలంలో డెవెలప్ మెంట్ కార్యక్రమాలు చేస్తారేమో అనుకుంటాం కాని ఈ డెవెలప్ మెంట్ అధికారులు మాత్రం ఒక్క కార్యక్రమం కూడా చేసే పాపన పోలేదు డివిజన్ లో అనేకమంది యువకులు చదువుకొని ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటు అనేక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారు వారిమీద దృష్టి పెట్టి స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలు చేపట్టవచ్చు నామండలంలో ఇంతమంది యువతి యువకులు ఉన్నారు వీరికి చేతి వృత్తుల మీద శిక్షణ ఇప్పిస్తే అభివృద్ధి చెందుతారు అని ఏ ఎంపీడీఓ అయిన ప్రభుత్వానికి తెలియ పరిచిన వారు ఉన్నారా? ఎంపీడీఓ అంటే టైంకి వచ్చి సచివాలయ సెక్రటరిలను పిలుచుకొని తూ తూ మంత్రంగా డ్యూటీ చేసీ తిరిగి ప్రయాణం చేయడమే తప్పా మండలంలో ఎ ఎ సమస్యలు ఉన్నాయి వాటిని ఎలా పరిష్కరించాలి అనే ఆలోచనలు ఏ ఎంపీడీఓ కి లేదని ఆయన అన్నారు. మండలంలో ఉండే ఎంపీడీఓలు అభివృద్ధి అధికారులు వీరే మండలంను అభివృద్ధి పదంలో నడిపితే ఐ టి డి ఎ లో ప్రతి సోమవారం గ్రీవెన్స్ తో పనే ఉండదని అనారోగ్యం తో మండలాల్లో ఉండే ప్రాథమిక కేంద్రాలకు వెలితే మెరుగైన వైద్యం కోసం పెద్ద పెద్ద ఆసుపత్రులకు పంపినట్టు ఉందని గ్రీవెన్స్ లో ఏదైనా సమస్య మీద అర్జిపెడితే మీ మండల అధుకారులకు కలవండి అని తిరిగి ఐ టి డి ఎ నుండి మండలానికే పంపిస్తున్నారని మా ఆదివాసీలు ఏ పాపం చేసారు తెలుపగలరా అని వేదన పడ్డారు రేషన్ కార్డుల విషయం లో సచివాలయం లో ఆన్ లైన్ చేసుకోవాలి అన్నపుడు ఒక్క ఎంపీడీఓ అయినా నెట్వర్క్ సరిగా లేదు అని ప్రభుత్వానికి తెలియజేసే పని చేసారా? డిఎ ప్రజలు ఎలా పడితే మాకేంటి అని ఊరుకున్నారు తప్పా ఏ ఒక్కరు స్పందించలేదు కొన్ని మండలాల్లో పోటోల కోసం పోజులిచ్చే రాజకీయ నాయకుల చందంగా ఎంపీడిఓలు ఉన్నారంటే సిగ్గుచేటు అని అన్నారు ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నాటికి అయిన మీ మండలాల్లో అభివృద్ధి పనులకోసం ప్రపోజల్ ప్రభుత్వానికి పంపించక పోయిన కనీసం వారం లో రెండు పంచాయితీలు అయిన విజిటింగ్ చేయకపోయినా ఆదివాసీల సత్తా ఏమిటో చూపిస్తాం అని ప్రతిక ప్రకటన ద్వారా అధికారులకు తెలియజేసారు

# 76.. వార్డులో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి తరలించాలి



**ఆకాంక్ష గాజువాక న్యూస్ జూన్ 30 :** 76వ వార్డు, డంపింగ్ యార్డ్ తరలించాలని, గంగవరం పోర్టు కాలుష్యం నివారించాలని, జేపీసీ ఆధ్వర్యంలో జీవీఎంసీ కమిషనర్ కు, మేయర్ కు డిప్యూటీ మేయర్ కు వినతి......76 వార్డులో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ను వేరే చోటికి తరలించాలని, గంగవరం పోర్టు కాలుష్యం నివారించాలని, పోరాట కమిటీ జె ఏ సి నాయకులు 76 వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు, జీవీఎంసీ కమిషనర్ ని మరియు మేయర్ ని, డిప్యూటీ మేయర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు, 76వ వార్డు కార్పొరేటర్ శ్రీ గంధం శ్రీనివాసరావు కమిషనర్ కి సమస్యలు వివరిస్తూ. 76వ వార్డులో ఉన్న డంపింగ్ యార్డ్ వలన సుమారు 16 గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, ఈ డంపింగ్ యార్డ్ వేరే చోట తరలించాలని కోరుతూ గత ఐదు సంవత్సరాలుగా పోరాట కమిటీ జేపీసీ ఆధ్వర్యంలో, ప్రజలతో కలిసి అనేక పోరాటాలు చేయడం జరిగిందని, వివరించారు. ఈ సమస్య ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది ఎమ్మెల్యే సా నుకూలంగా స్పందించి, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తానని, ప్రజలకు హామీ ఇచ్చిన విషయాన్ని కమిషనర్ గారికి వివరించారు. 76వ వార్డ్ ప్రజలకు డంపింగ్ యార్డ్ సమస్య జీవన్మరణ సమస్యగా మారింది. తక్షణమే డంపింగ్ యార్డ్ వేరే చోటికి తరలి ంచాలని విజ్ఞప్తి చేశారు. దీనితో పాటుగా పుండు మీద కారంలా గంగవరం పోర్టు కాలుష్యం విపరీతంగా రావడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయిపోతున్నారు. కాలుష్యం నియంత్రణలో గంగవరం పోర్టు యాజ మాన్యం నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారు యాజమాన్యంపై చర్యలు తీసుకొని, 16 గ్రామాలకు ప్రజలు ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో, వైసిపి నాయకులు రంభ నారాయణమూర్తి, సిపిఎం నాయకులు ఎం రాంబాబు, సిపిఐ నాయకులు సత్యనారాయణ, జనసేన పార్టీ నాయకులు, %=%. గోవింద రావు, నావస్ అపార్ట్మెంట్ అధ్యక్షులు అశోక్, రామచంద్ర నగర్ అధ్యక్ష కార్యదర్శులు, నారాయణరావు, డి రమణ, రమేష్,గిరి, కమలాకర్, పలు గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు గిరిజనయేతరుల ఆధీనంలో ఎలా ఉన్నాయి?

## గిరిజనయేతరుల ఆక్రమణంలో ఉన్న ప్రభుత్వ, ఆదివాసి భూములు తక్షణమే స్వాధీనం చేసి ఆదివాసీలకు పంచాలి.




**రంపచోడవరం నియోజకవర్గం ఆకాంక్ష జూ30 ప్రజా గర్జన న్యూస్ :** అడ్డతీగల మండలం సరంపేట గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో వేలాది ఎకరాల ప్రభుత్వ మరియు ఆదివాసి భూములు గిరిజనయేతరుల ఆక్రమణలో ఉన్నాయని, వాటన్నిటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఆదివాసులకు పంచాలని డిమాండ్ చేశారు. అడ్డతీగల మండలంలో వందలాది ఎకరాలు భూములను గిరిజనయేతరులు కబ్జాలు చేసి వ్యవసాయం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా గొండోలు పంచాయతీలో పూర్వం నుండి ఆదివాసి సాగులో ఉన్న భూములు,. దేవుడు మాన్యం భూములు, పోరంబోకు గయ్యాలు భూములు, గ్రామ కంఠం భూములును నాన్ ట్రైబల్స్ కబ్జా చేసి వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. సరంపేట గ్రామ పరిధిలో గల సుమారు 20 ఎకరాలు ప్రభుత్వము ఆదివాసులకు కాలనీలు నిర్మించుట కొరకు కొనుగోలు చేసిన భూమిలో జీడి మామిడి తోట ఉంది, ప్రతి సంవత్సరం ఆ తోటలో పండే పంట కి పంచాయతీ తరపున పాటవేసి పంట ఫలసాయాన్ని ఆదివాసులు కోసుకొని అమ్ముకునేలా చూడాల్సిన పంచాయతీ సెక్రెటరీ ప్రతి సంవత్సరం పంటను నాన్ ట్రైబల్స్ కి అమ్ముతున్నారు. దీని వెనుక స్థానిక ప్రజాప్రతినిధి, రాజకీయ నాయకులు, మండల డెవలప్మెంట్ అధికారీ, రెవిన్యూ అధికారుల హస్తం ఉందని ఆయన తెలియజేశారు. ప్రభుత్వానికి సంబంధించిన భూమిలోని పంటను గిరిజనయేతరులకు అమ్మటం చట్ట విరుద్ధమని, కావున దీని వెనకున్న ప్రజాప్రతినిధులపై అధికారులపై ఏజెన్సీ చట్టాల కనుగుణంగా క్రిమినల్ కేసులు వెయ్యాలని డిమాండ్ చేశారు. చదువు లేని అమాయక ఆదివాసులను ఆసరాగా చేసుకుని ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ ఇటువంటి దురాక్రమనలకు పాల్పడుతున్నారని ఇటువంటి నా ట్రైబల్స్ కి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు అండగా ఉండి ఆదివాసులకు అన్యాయం చేయటం సిగ్గుమాలిని చర్యగా ఆయన విమర్శించారు. అదేవిధంగా ప్రభుత్వానికి సంబంధించిన అనేక భూముల్లో పామాయిల్ తోటలు, చెరువులు నిర్మించి చాపల పెంపకాలు, జీడి మామిడి తోటలు పెట్టి ప్రభుత్వ ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వ్యవసాయాలు చేస్తున్నారని, వాటన్నిటినీ ప్రభుత్వము స్వాధీన పరుచుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా అడ్డతీగల మండల కేంద్రంలో రోడ్డు వైండింగ్ పేరుతోటి మార్కింగ్ గీసిన పంచాయితీ రెవెన్యూ అధికారులు మార్కింగ్ వేసిన విధంగా కూల్చకుండా వదిలేసారు. ఈను మూలాన నాన్ ట్రైబల్స్ వాళ్ల వ్యాపార సముదాయాలుకు నష్టం కలగకుండా వాళ్లకు నచ్చినట్లు, అనుకూలంగా కొంచెం కొంచెం తొలగించుకుంటున్నారు. ఈ అవకాశం స్థానిక అధికారులు చట్ట విరుద్ధంగా వాళ్ళకి కల్పించడం సరికాదని అన్నారు. దీని వెనుక లక్షల రూపాయలు నాన్ ట్రైబల్స్ నుంచి అధికారులకు చేతులు మారాయని విమర్శించారు. ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు న్యాయస్థానాల ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతంలోని నాన్ ట్రైబల్స్ ఆక్రమణలు, అక్రమ కట్టడాలు, వ్యాపార సముదాయాలు తొలగించే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉద్యమం ఆపదని, ఆదివాసులు ఐక్యం చేసి నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలు కూల్చే వరకు ఐక్య ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. అలాగే అడ్డతీగల మండలంలో పలు గ్రామాలకు తారు రోడ్డు నిర్మించుటకు నిధులు మంజూరైనప్పటికీ అధికారులు రోడ్ల నిర్మాణాలు చేపట్టకుండా జాప్యం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాన్ ట్రైబల్స్ ప్రభుత్వ భూముల ఆక్రమించుకొని వ్యవసాయలు చేస్తున్న వారిపై, వారికి అండగా ఉంటున్న రెవెన్యూ అధికారులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని, బినామీ పేర్లతో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ దారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియ వేగవంతం చేయాలని ఎక్కడెక్కడ మార్కింగ్లు వేసి కూల్చకుండా అధికారులు జాప్యం చేస్తున్నారో వారందరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉన్నత అధికారులను కోరడమైనది. గిరిజనయేతరుల ఆక్రమణల తొలగింపు ఉద్యమానికి సంబంధించి కరపత్రాన్ని ఈ సమావేశంలో ఆదివాసీల చైతన్యం కోసం అవగాహన కోసం ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ నాయకులు పీట ప్రసాద్, నాయకులు కారు నాగరాజు, సింగోజి సత్తిబాబు, అప్పలకొండ, కారు సావిత్రి, సాగిన వీరమ్మ, కారు చంద్రరావు, వెంకటరమణ, చల్లాయమ్మ, రాజమణి, కార్యకర్తలు ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి పాలనాలోనే విద్యారంగం పూర్తిగా నాశనమైంది,

## ఈసెట్ కౌన్సిలింగ్ పై మాజీ సిఎం జగన్ ఎక్స్ ప్రకటన హాస్యాస్పదం టిఎన్ఎస్ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ పేర్కొన్నారు



**అల్లూరి జిల్లా పాడేరు/ఆకాంక్ష (న్యూస్ రిపోర్టర్ సేవా శోభన్ రాజ్) జూన్ 30 :** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విలేకరుల తో అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ మాట్లాడుతూ గత వైసీపీ పార్టీ జగన్ రెడ్డి హయాంలో ఈసెట్ కౌన్సెలింగ్ 2022 సెప్టెంబరు,2023లో జూలై ఆఖరుకు కౌన్సెలింగ్ పూర్తి చేశారు. గతంలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డికి తెలియదని ఏద్దేవా చేశారు, నేడు రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహణపై విమర్శించడం జగన్ అజ్ఞానానికి నిదర్శనమని ఘాటుగా విమర్శించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర విద్య శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ విద్య వ్యవస్థ ను బలోపేతానికి విద్య వ్యవస్థను గాడిలో పెట్టడం జరిగిందని ఉపాధి ఉద్యగ అవకాశాల కల్పనకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేయడం జరుగుతుందని వైసీపీ పార్టీమాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం జగన్ రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని టి ఎన్ ఎస్ ఎఫ్ అరకు పార్లమెంట్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పాంగి పాండు రంగ స్వామి సర్పంచ్, డివిజన్ నాయకులు, విశ్వనాధం సూపర్ సర్పంచ్,రామ రావు టీడీపీ నాయకులు, నాగేశ్వరావు టీడీపీ ప్రధాన కార్యదర్శి,కొండబాబు బీజేపీ యువ మోర్చా అధ్యక్షులు,అచ్చి బాబు టీడీపీ నాయకులు,త్రినాధ్ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్,తిరుపతి రావు టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ సన్మాన మహోత్సవం సన్మాన గ్రహీత కుప్పా చిలకమ్మ

**ఆకాంక్ష జూన్ 30 కొయ్యూరు రిపోర్టర్ రమేష్ :** అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో గల రావణ పల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నతపాఠశాల లోవిధులు నిర్వహిస్తున్న ఏపీడబ్ల్యు స్కూల్ అసిస్టెంట్ కుప్పా చిలకమ్మ పదవి విరమణమహోత్సవ కార్యక్రమం స్థానిక ప్రధానోపాధ్యాయురాలు మృదుభాషిణి పర్యవేక్షణలో సంధ్య మేడం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కాగా!!సభకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ రాంబాబు పాల్గొన్నరు ఈ సందర్భంగా జలుమూరి వెంకట గిరిబాబు మాస్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగ వ్యవస్థలో ప్రభుత్వ పాలనలో అనేక రంగాల్లో పనిచేస్తున్నారు. కాని అన్నిటి కన్నా ఉత్తమమైన ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి!. అటువంటి ఉపాధ్యాయ వృత్తిలో కుప్పా చిలకమ్మ మేడం 62 వ సంవత్సరానికి అడుగు పెట్టి నేడు పదవి విరమణ పొందారు. ఆమే స్నేహ సీలి, మృదు స్వభావి, విద్యార్థులను సొంతపిల్లల కన్న ఎక్కువగా చూసుకొంటూ!!తన




వృత్తిలో నిమగ్నం అవుతు పిల్లలను ఆకర్షిస్తుంటారు. విధుల పట్ల నిబద్ధత కలిగి నికర్షిగా విధులు నిర్వహించారు. సహచర ఉపాధ్యాయులే కాకుండా పిల్లల తల్లిదండ్రులు, పబ్లిక్ లో అందరి మన్ననలు పొందారు. ఇప్పుడు ఆమె శేష జీవితంలో ఏకైక కుమార్తె ఉమా క్రాంతి కిరణ్, అల్లుడుడా! రాజు మనువాళ్లు, నాని, సింటు, కుటుంబ సభ్యులు, పెద్ద అ క్కశెట్టి బాలమ్మ సాత నారాయణమ్మ, బొంకు రాజులమ్మ,పూడిగి చెల్లయమ్మ, దేపూరు వెంకట లక్ష్మిబ్బాయి, కుప్పా మోదకొండమ్మ,సభ్యులతో శేష జీవితం అన్యోన్యంగా గడిపి ఆయరాఆరోగ్యాలతో నూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో! కొయ్యూరు ఎలిమెంట్ స్కూల్ హెచ్ఎం లోచల ప్రనింద్ర, చిట్టెంపాడు ప్రధానోపాధ్యాయుడు. జోరంగి సత్యనారాయణ, వై ఎన్ పాకల్ వార్డెన్ వసుపరి సత్యవతి, ఉపాధ్యాయురాలు వస్పరి లీలావతి, టీచర్స్ బొంకు రాజబాబు, భరత్ కుమార్, సుబ్బలక్ష్మి, ప్రధాన ఉపాధ్యాయురాలు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అభిమానులు, విద్యార్థులు కుటుంబ సభ్యులు. భారీగా పాల్గొన్నారు



# పునాదులకే పరిమితమైన తహశీల్దార్ కార్యాలయం



**అల్లూరి జిల్లా, చింతపల్లి_ఆకాంక్ష ప్రతినిధి (శ్రీనువాసరావు ) జూన్ 30 :-** చింతపల్లిలో తహశీల్దార్ కార్యాలయం నిర్మాణం పునాదుల దశలోనే నిలిచిపోయి అధికారులు, సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 2018లో అప్పటి శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి శంకుస్థాపన చేసిన ఈ నిర్మాణం కోసం ప్రభుత్వం సుమారు 90 లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఆధునిక సౌకర్యాలతో రికార్డులు భద్రంగా ఉంచుకునే విధంగా భవనం నిర్మించాలని ఉద్దేశం ఉండగా, గుత్తేదారు పునాదుల వరకు పనులు చేపట్టి ఆపై పని ఆపేశారు. అంతలో కరోనా వ్యాప్తి ఉద్ధృతమై, గుత్తేదారు మహమ్మారి బారిన పడి మృతిచెందడంతో నిర్మాణం పూర్తిగా ఆగిపోయింది. ఫలితంగా చింతపల్లికి నూతన తహశీల్దార్ కార్యాలయం కల సాక్షాత్కారం కాకుండా నిలిచిపోయింది. ప్రస్తుతం ఉన్న కార్యాలయం వర్షాకాలంలో జలమయం కావడంతో రికార్డులు రక్షించడం, విధులు నిర్వహించడం కష్టతరమవుతోంది. ప్రజల డిమాండ్ నూతన భవన నిర్మాణానికి ఏర్పాటు చేసిన స్మారకశిల్పం మాత్రమే సంకల్పాన్ని గుర్తుచేస్తున్నది. ఈ సంకల్పం వృధా కాకుండా చూడటమే ప్రభుత్వ అధికారుల బాధ్యతగా స్థానికులు గుర్తుచేస్తున్నారు. తక్షణమే పనులు పున:ప్రారంభించి పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రహదారిపై చెట్టు కూలి ప్రయాణం అర్ధాంతరంగా నిలిచింది

## సమయస్ఫూర్తిగా చేరిన సిబ్బంది చెట్టును తొలగించడంతో ప్రయాణికుల ఊరట



**అల్లూరి జిల్లా,చింతపల్లి ఆకాంక్ష ప్రతినిధి (శ్రీనువాసరావు ) జూన్ 30 :-** మండలంలోని రౌరింతాడ వద్ద చింతపల్లి%–%లంబసింగి జాతీయ రహదారిపై పెద్ద చెట్టు అకస్మాత్తుగా పడిపోయింది. ఆదివారం ఉదయం జరిగిన ఈ ఘటనతో రహదారి పూర్తిగా మూతపడింది. దాంతో చింతపల్లి%–%నర్సీపట్నం ప్రధాన రహదారిపై రాకపోకలు సుమారు గంటపాటు స్తంభించాయి. సమాచారం అందుకున్న జాతీయ రహదారి విభాగం సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని చెట్టును తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. తక్కువ సమయంలోనే కుదురుగా చర్యలు తీసుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ఫలితంగా చింతపల్లి, నర్సీపట్నం, పాడేరు ప్రాంతాల వాహనదారులు, ప్రయాణికులు మళ్లీ యథావిధంగా రాకపోకలు కొనసాగించారు. రహదారి సమస్యను వేగంగా పరిష్కరించిన సిబ్బందికి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# అధ్వానంగా మారిన తర్గం దేవపురం రోడ్లు, ప్రయాణికులు ఆదమరిస్తే అంతే సంగతులు,



**అల్లూరి జిల్లా/ ఆకాంక్ష జూన్ 30 :** అల్లూరి జిల్లా పాడేరు మండలంలో పరిధిలో దేవపురం పంచాయతీ తర్గం, దేవపురం ప్రధాన రహదారులు ప్రమాదకరంగా మారింది, గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మరింత ప్రమాదకరంగా తయారయింది, రోడ్లంతా గోతులు మాయంగా తయారై రోడ్డుకి ఇరువైపులు కోతలకు గురైంది, ఈ రహదారి పై ప్రయాణించాలంటేనే కత్తికి సాముల మారింది, వరుస ప్రమాదాలతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు, ఈ రహదారి మరమ్మతులు చేపట్టాలని గతంలో పలుమార్లు విన్నవించిన అధికారులు పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వర్షాకాలంలో వేరే మార్గం లేక ఈ రహదారిపైనే ప్రజలు ప్రయాణించాల్సిన పరిస్థితి దాపురుతుంది, ప్రజా ప్రతినిధులు అధికారులు ఇటువంటి రహదారిపై ప్రత్యేక దృష్టి సారించి రహదారి నిర్మాణంకు అవసరమైన నిధులు కేటాయించాలన్నారు, ఎన్ని కాల సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధులతో కలిసి ఎన్నో హామీలు ఇస్తున్నారని ఎన్నికల తర్వాత హామీలను విస్మరిస్తున్నారని , ఓట్ల సీట్ల కోసమే బరితప్పిస్తున్న నాయకులు ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తున్నారని ఈ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు, అత్యవసర సేవలకు రహదారి సౌకర్యం సక్రమంగా లేక ఈ ప్రాంత ఆదివాసి ప్రజలు ఎంతో ఇబ్బందులకు గుర వుతున్నారు, కూటమి ప్రభుత్వ ఇప్పటికైనా మారుమూల గ్రామాల్లో రహదారులు నిర్మాణం కు నిధులు కేటాయించి రోడ్డు సౌకర్యాలు కల్పించాలని సమీప గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

# రోగికి ఆర్థిక సహాయం అందించిన మనసున్న మా రాజు గిరిజనుల ముద్దుబిడ్డ టీ మల్లేష్ హెల్పింగ్ హాండ్స్



**ఆకాంక్ష జూన్ 30 కొయ్యూరు :** అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, పెద గదబపాలెం పంచాయతీలోని కొత్తూరు గ్రామానికి చెందిన సుర్ల నాగరాజు కాళ్ళ వాపు కారణంగా నడవలేని స్థితిలో ఉన్నారు. మన గిరిజనుల ముద్దుబిడ్డ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నాను అంటూ గిరిజనుల ఏ కష్టం వచ్చినా ప్రాణాలను మా వంతు సహాయంగా కాపాడుతున్న, ప్రత్యేక దైవం వంటి మన గిరిజన ముద్దుబిడ్డ టి మల్లేష్. హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి టి.మల్లేష్ ఆయనను సందర్శించారు. సంపత్ వినాయక ల్యాబ్ ప్రతినిధి తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా అందించిన నగదును హెల్పింగ్ హాండ్స్ ప్రతినిధి టి.మల్లేష్ సుర్ల నాగరాజుకు అందజేశారు.


# జనం కోసం జర్నలిజం దినపత్రిక శాయంపేట



ఆకాంక్ష : కాంగ్రెస్ గవర్నమెంట్ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని ఈరోజు శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల కోసం ఆధ్వర్యంలో శాంతియుత చేపట్టడం జరిగింది హామీలు ప్రతి ఒక్క ఉద్యమకారునికి 250 చదరపు గజాల జావా 2. ఝూర?ండ్ రాష్ట్రంలో మాదిరిగా నెలకు 25 వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యం మరియు ఉద్యమకారులకు గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని అదేవిధంగా ఉద్యమకారులకు పదివేల కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లలో మరియు రాజు నూనితాసంలో 20% ఉద్యమకారులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ %ఓజ్ష% పాపన్న, ఇమ్మడి శెట్టి రవీందర్ శాయంపేట మండల అధ్యక్షుడు, పొడి శెట్టి గణేష్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మండల ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కానుగుల నాగరాజు, శాయంపేట టౌన్ ప్రెసిడెంట్ రంగు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లవైన సారయ్య, గిద్ద మరి సురేష్, గిద్ద మరి రామన్న, రాయరాకుల మొగిలి రాష్ట్ర నాయకులు, నరహరిశెట్టి రామకృష్ణ, తుమ్మ ప్రభాకర్, గంట శ్యాంసుందర్ రెడ్డి, బాసని నవీన్, మారేపల్లి సదానందం, సంఘాల సలేందర్ రెడ్డి, ఎండి రఫీ, ఎండి రాజ్ మహమ్మద్, ఎండి మదర్ సాబ్, కర్రు ఆదిరెడ్డి, చల్ల రాజిరెడ్డి, కోలా ఆనందం, నాలిక రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీలో ఉద్యోగం చాలా శ్రమతో కూడుకున్నది

- ప్రతి ఉద్యోగి సంస్థ అభివృద్ధి కోసం విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేస్తారు..
- పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి..
- ఆర్టీసీలో ఎంతో పని ఒత్తిడి ఉన్నా గత 28 ఏళ్లుగా డ్రైవర్ గా అంబాల సాంబయ్య విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేయడం గొప్ప విషయం..
- భూపాలపల్లి ఆర్టీసీ బస్సు డిపోలో జరిగిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ అంబాల సాంబయ్య పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, 30 జూన్ 2025 ఆకాంక్ష జర్నలిజం దినపత్రిక : టీజీఎస్ఆర్టీసీలో ఉద్యోగం చేయడం అంటే చాలా శ్రమతో కూడుకున్నదని, ప్రతీ ఉద్యోగి సంస్థ యొక్క అభివృద్ధి కోసం విధుల్లో చేరిన నాటి నుండి అహర్నిశలు కృషి చేస్తారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు అన్నారు.

# శ్రీ . రేవంత్ రెడ్డి గారు ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం...



ఆకాంక్ష దినపత్రిక వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు, అటవీ పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయా శాఖమంత్రి వర్యులు గౌ. శ్రీమతి కొండా సురేఖ మురళీధర్ రావు గార్ల అదేశాల మేరకు 22వ డివిజన్ లోని 11-24-276 పోచం మైదాన్ ఐపీసీ చర్చ్ బ్యాక్ సైడ్ లో , ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు భూమి పూజా మరియు లైవ్ జియో టాకింగ్ తో కార్యక్రమం స్థానిక కార్పొరేటర్ “ బస్వరాజ్ కుమారస్వామి గారి ఆధ్వర్యంలో వార్డ్ ఆఫీసర్ స్రవంతి మేడం మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ మరియు డివిజన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# యువత మత్తుకు బానిస కావొద్దు:దామెర ఎస్సై కొంక అశోక్




ఆకాంక్ష జర్నలిజం దినపత్రిక : ఈ రోజు జాగృతి పోలీస్ కళా బృందం, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ గారు శ్రీ సన్ ప్రీత్ సింగ్ %ఖూా% గారి ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం దామెర గ్రామంలో పోలీస్ కళా జాగృతి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్,రోడ్డుప్రమాదాలు, డయల్100, బాల కార్మికులు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, గుట్క,గంజాయి, డ్రగ్స్,మత్తు పదార్థాల వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మూఢ నమ్మకాలు, మరియు 4 %+% అంశాలపై పాటల ద్వార నాటిక ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి దామెర %బా×% కొంక అశోక్ గారు, హెడ్ కానిస్టేబుల్స్ ,కానిస్టేబుల్ ఆఫీసర్స్, గ్రామ పంచాయతీ సెక్రటరీ ,మరియు జాగృతి కళాబృందం ఇంఛార్జి %ూూ×% నాగమణి గారు, కళాకారులు విలియమ్, వేంకటేశ్వర్లు, రత్నయ్య , శ్రీనివాస్, విక్రమ్,చిరంజీవి, మరియు 200 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ బోర్ల పై శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి పిర్యాదు.

అక్రమ బోర్ల ద్వారా నడుస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించాలి • నీటి వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..





శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి.. మక్త మహబూబ్ పేట్ గ్రామం లో అక్రమంగా బోర్లు వేసి నడిపిస్తున్న వాటర్ ప్లాంట్ లను తొలిగించి, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలనీ కోరుతున్నాము అని మక్తా ప్రజలు శేరిలింగంపల్లి ఎమ్మార్వో కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసారు. మక్తా గ్రామంలో కొంతమంది అక్రమంగా బోర్లు వేసి వాటర్ ప్లాంట్ ల ద్వారా నీటిని అమ్ముకుంటూ వ్యాపారం చేస్తూ దర్జాగా నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పొయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయనే విషయాన్ని గతంలో తమ దృష్టికి అనేక సార్లు తీసుకువచ్చామని, తమ సిబ్బంది వారి పై చర్యలు తీసుకోక పోగా వారికీ కొమ్ము కాస్తూ పిర్యాదు చేసిన విషయాన్ని అక్రమధారులకు తెలియజేస్తున్నారు. గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల, తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయి. ఇలా అనేక చోట్ల ప్లాంట్ లున్నాయి. బోర్లను తొలిగించి, వాటర్ ప్లాంట్ లు నడిపిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి. ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పుడు కూడా చర్య తీసుకోకపోతే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకు పోయి, స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని. లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజల తో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం



## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

కైకలూరు, ఆకాంక్ష కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా కైకలూరు మండలం శృంగవరప్పాడులో కొల్లేరు ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు, కొల్లేరు పరిరక్షణ సమితి ప్రతినిధులతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తొలిసారి తాను కైకలూరు నియోజకవర్గం పర్యటనకు వచ్చిన సందర్భంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్దలు కొల్లేరు సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని ఎంపీ తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ఎంపీగా విజయం సాధించిన అనంతరం కొల్లేరు ప్రాంత వాసుల సమస్యపై పూర్తి అవగాహన చేసుకున్నట్లు పేర్కొన్నారు. కొల్లేరు సమస్య పరిష్కారానికి నోచుకోదని, ఆ విషయంలో జోక్యం చేసుకోవద్దని కొందరు సన్నిహితులు తనను వారించినా, కొల్లేరు ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్న తాను వారి పక్షాన నిలబడినట్లు ఎంపీ స్పష్టం చేశారు. సమస్య ఎప్పటిలోగా పరిష్కారం అవుతుందనే నిర్దిష్టమైన గడువు తాను చెప్పలేనని, కొల్లేరు సమస్యకు మాత్రం శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఘంటాపథంగా తెలియజేశారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగానే, మానవతా దృక్పథంతో కొల్లేరు ప్రజల సమస్యకు పరిష్కారం చూపుదామని భరోసా కల్పించాలని ఎంపీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కొల్లేరు సమస్య అనే చిక్కుముడిని ఒక్కొక్కటిగా విప్పుకుంటూ ముందుకు వెళుతున్నట్లు ఎంపీ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ ప్రతినిధులు కూడా సానుకూలంగానే నివేదిక సమర్పించారని ఎంపీ తెలిపారు. ఈ ప్రాంతంలో నెలకొన్న ఇతరత్రా సమస్యలను మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి వివరించనునట్లు ఎంపీ పేర్కొన్నారు. కొల్లేరు ప్రాంత వాసులు ధైర్యంగా ఉండాలని, కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు అండగా ఉన్నాయని, త్వరలోనే శుభవార్త వింటారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా కల్పించారు. అనంతరం కొల్లేరు ప్రాంత ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. తొలిసారి తమ గ్రామానికి వచ్చిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు స్థానిక పెద్దలు, ప్రజాప్రతినిధులు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించారు. అంతకు ముందు శృంగవరప్పాడుకు చెందిన మహిళలు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతూ బ్రహ్మ రథం పట్టారు. అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కొల్లేటికోటలో కొలువైన శ్రీశ్రీ పెద్దింటి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.

# మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, ఆకాంక్ష ప్రజలనుండి అందే మీకోసం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) మీ కోసం కార్యక్రమాన్ని సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కే ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, అదనపు ఎస్పీ సత్యనారాయణ, మెప్మా పీడీ సాయిబాబు,విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు లతో కలిసి నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి 169 అర్జీలు స్వీకరించారు.

## 10 సూత్రాల పై స్వాతంత్ర దినోత్సవ శకటాలు

అంతకు మునుపు జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమై మాట్లాడుతూ ఈసారి ప్రభుత్వం అమలుపరిచే 10 సూత్రాల పథకాలపై శకటాలను తయారు చేయాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయని, ఆ ప్రకారంగా శకటాలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఒక్కో సూత్రానికి సంబంధించి ముగ్గురు లేదా నలుగురు జిల్లా అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.అదేవిధంగా రాష్ట్ర మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడే ప్రసంగాన్ని కూడా 10 సూత్రాల అనుసరించి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అందుకు తగిన విధంగానే సంబంధిత జిల్లా అధికారులు వారి కార్యక్రమాలు, పథకాలకు సంబంధించిన వివరాలను సమాచార శాఖ ఉపసంచాలకులకు, సిపిఓలకు అందజేయాలన్నారు.కోర్టు కేసులకు సంబంధించి ప్రస్తావిస్తూ జిల్లా కలెక్టర్ జలవనరుల శాఖలో 55 కేసులు కోర్టు దిక్కరణ కేసులు ఉన్నాయని, 19 కౌంటర్లు ఇప్పటివరకు దాఖలు చేయలేదని, 6 కేసులకు సంబంధించి వకాలతులు ఇప్పటివరకు దాఖలు చేయలేదని చెబుతూ వెంటనే వాటిని దాఖలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో కూడా 15 కేసులకు సంబంధించి ఒకటి కూడా కౌంటర్లు దాఖలు చేయలేదని చెబుతూ వెంటనే కౌంటర్లు దాఖలు చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా ఉద్యోగుల వేధింపుల నివారణకు కమిటీల ఏర్పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో 10 మంది ఉద్యోగులకు మించి పని చేస్తుంటే తప్పనిసరిగా అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలని మహిళా ఉద్యోగుల పట్ల వేధింపులు జరిగినప్పుడు వాటిపై సమీక్షించాలని సూచించారు.

## మెప్మా మహిళలకు ట్యాబుల పంపిణీ

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ( మెప్మా)లో పనిచేస్తున్న మహిళా రిసోర్స్ పర్సన్ లకు జిల్లా కలెక్టర్ పరిపాలన సౌలభ్యం కోసం టాబ్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వి పార్వతి, డి ఎఫ్ ఓ సునీత, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, ఉద్యాన అధికారి జే జ్యోతి, మత్స్యశాఖ పశుసంవర్ధక శాఖ అధికారులు చంద్రశేఖర్, చిన్న నరసింహులు, ఐ సి డి ఎస్ పి డి ఎంఎన్ రాణి, డి టి డబ్ల్యూ ఓ ఫణి ధూర్జటి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, సిపి ఓ భీమరాజు, వృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి కామరాజు, పౌరసరఫరాల సంస్థ డిఎం శివరాం ప్రసాద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా సమాచార పౌర సంబంధాలు అధికారి, కృష్ణా జిల్లా మచిలీపట్నం వారిచే జారీ చేయబడినది

# జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో కాంస్య పతకం సాధించిన అన్నవరం శ్రీ శారద విద్యార్థి.

అన్నవరం ఆకాంక్ష..... ఇటీవల ఝూర?ండ్,హరిద్వార్ లలో జరిగిన జాతీయ స్థాయి టైక్వాండో సబ్ జూనియర్ కేటగిరి అండర్ 21 కేజీ విభాగంలో పి.కార్తీకరాజా కాంస్య పతకం సాధించాడని స్కూల్ కరస్పాండెంట్ కృష్ణ వర్మ తెలిపారు.జాతీయస్థాయిలో కాంస్య పతకం సాధించి స్కూల్ కి మరియు అన్నవరం గ్రామానికి జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించిన కార్తీక్ రాజాని గ్రామస్తులు మరియు టైక్వాండో కోచ్ కే.వి.సత్యనారాయణ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పిఇటి కోళ్ళ.సురేష్ మరియు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# రూ.15 కోట్లతో జల వనరుల శాఖలో అభివృద్ధి పనులు

- కూటమి ప్రభుత్వంలో జల వనరుల శాఖకు పునరుత్తేజం
- దివిసీమకు సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- మోపిదేవి వార్పులో ఎల్ఎఫ్ఆర్ వద్ద గేట్లకు ప్రత్యేక పూజలు
- కృష్ణమ్మకు సారె సమర్పించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్



మోపిదేవి, ఆకాంక్ష : ఏడాదిలోనే రూ.15 కోట్లతో జల వనరుల శాఖలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పులిగడ్డ ఆక్విడెక్టు ద్వారా దివిసీమకు సాగునీరు విడుదల చేశారు. మోపిదేవి వార్పులో ఎల్.ఎఫ్.ఆర్ వద్ద గేట్లకు పూజలు చేసి నీటిని విడుదల చేసి కృష్ణమ్మకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.డీ.ఏ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జల వనరుల శాఖకు పునరుత్తేజం కలిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ రంగం అస్థవ్యస్తంగా మారిందన్నారు. వైసీపీ హయాంలో కనీసం లాకుల గేట్లు కూడా మార్చలేదని, పులిగడ్డ ఆక్విడెక్టు దయనీయ స్థితికి చేరుకుందన్నారు. చిల్లులు పడిన గేట్లు చూసి తాము ఉద్యమాలు చేసినా నాటి ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఎన్.డీ.ఏ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో నియోజకవర్గంలో ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేశామన్నారు. పులిగడ్డ ఆక్విడెక్టు రూ.కోటీ 30 లక్షలతో సమగ్ర అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఔట్ ఫాల్ స్లూయీజుల పునర్నిర్మాణానికి నాబార్డ్ ద్వారా రూ.36 కోట్లు మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వచ్చే వేసవి నాటికి అన్ని పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సముద్రపు, నది కరకట్టల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తూర్పు కృష్ణా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, చల్లపల్లి, నాగాయలంక డీసీ చైర్మన్లు నిడమానూరు దిలీప్ కుమార్, బండ్రెడ్డి మల్లికార్జునరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ్ ప్రసాద్, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, సనకా ప్రశాంత్, సర్పంచ్ దిడ్ల జానకి రాంబాబు, మాజీ ఎంపీపీలు బండే కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ఆసుపత్రి డైరెక్టర్ కృష్ణకుమారి, జనసేన చల్లపల్లి టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు, ఇరిగేషన్ శాఖ ఈఈ రావెళ్ల రవికిరణ్, డీఈఈలు దాసరి గౌతమి, జే.బాబూ నాయక్, వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, కూటమి నాయకులు గుడివాక శివరావు, కోసూరు శివాజీ, బాదర్ల లోలాక్షు నాయుడు, అడపా రాంబాబు, మండలి యుగంధర్, మెరకనపల్లి నరేష్, ముద్దినేని చంద్రరావు, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, బచ్చు శ్రీహరి, కాగిత రామారావు, లింగం బాబూరావు, చెన్ను బాబూరావు, యలవర్తి నాగ మునేశ్వరరావు, జరుగు పోతురాజు, యడ్లపల్లి బుజ్జి, సుగ్గన పవన్ కుమార్, తోట సోమశేఖర్, మండలి శివప్రసాద్, మండలి సుధీర్, నీటి సంఘాల అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులు పరిష్కరించుటలో జాప్యం ఉండరాదు:జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి

## పోలీసు ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమానికి 63 వినతలు.



శ్రీకాకుళం, ఆకాంక్ష : పబ్లిక్ గ్రీవెన్స్ స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పట్ల జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా, త్వరితన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 63 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా వృద్దులు వికలాంగుల అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులు ఆదేశించారు. పిర్యాదులు వివరాలు మొత్తం 63 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన,ఆస్తి తగాదాల,సివిల్, ఇతరత్రా అంశాలపై స్వీకరించాను.

# డెంగీ జ్వరాలపై అవగాహన పోస్టర్ల విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు, ఆకాంక్ష : డెంగ్యూ వ్యాధిలక్షణాలు, నివారణ చర్యల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాల్లో భాగంగా డెంగీ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ముద్రించిన పోస్టర్లను, బ్యానర్లను కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాప్తిని అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అదే విధంగా మురుగునీరు నిల్వలేకుండా చూడాలన్నారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఈ విషయంపై వైద్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకు డెంగ్యూ జ్వరాల పట్ల అవగాహన కల్పిస్తూ డెంగ్యూ దోమ ఆడ ఈడిస్ దోమ మన గృహాలు గృహ బయట ఉండే మంచినీటి నిలవ ప్రాంతాలైన తొట్టెలు మూతలు లేని బావులు, డ్రమ్ములు రుబ్బిరోళ్లు, పోలకుండీలు ఫ్లవర్ వాసులు అలాగే వర్షాకాలంలో వర్షం నీరు ఎక్కడబడితే అక్కడ నిల్వ ఉంటుంది కాబట్టి వర్షం నిల్వ ప్రాంతాల్లో డెంగ్యూ దోమ ఆవాసాలు ఏర్పరచుకుంటాయన్నారు. కనుక ప్రజలు వారానికి ఒకసారి నీటినిల్వ ప్రాంతాలైనటువంటి తొట్టెలు కడుక్కొని మూతలు పెట్టుకోవాలని వర్షపు నీటి నిలువ ప్రాంతాల్లో వాడేసిన ఇంజన్ ఆయిల్ లేక మట్టితో పూడ్చుకోవాలని, క్విజ్ వెనక బాక్సులో స్పాంజ్ గాని క్లాత్ గాని ఉంచి వారానికోసారి, రెండు సార్లు పిండుకోవాలన్నారు. డెంగ్యూ దోమ పగటిపూట కూడుతుంది కాబట్టి ఇల్లు ఊడ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలతో మూడు టీములుగా ఏర్పడి ఇంటింటికి వెళ్లి డెంగ్యూ దోమలమూలంగాకలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమ లార్వాలను అరికట్టినట్లయితే చాలావరకు డెంగు జ్వరాలు తగ్గుతాయి కాబట్టి సిబ్బంది తప్పనిసరిగా ప్రజలకు దోమ లార్వాలను సోదాహరణగా చూపించి అవగాహన కలిగించాలని సూచించారు. అలాగే పంచాయతీ రాజ్ మరియు మున్సిపల్ శాఖ అధికారులు యాంటీ లార్వా ఆపరేషన్ మరియు ఫాగింగ్ కార్యక్రమం రెగ్యులర్ గా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. దాత్రి రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ మాలిని, జిల్లా మలేరియా అధికారి పిఎస్ ప్రసాద్, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. రాజీవ్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, తదితరులు ఉన్నారు.

# పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించండి




విజయవాడ,ఆకాంక్ష : పేదలకు అందించే ఇళ్లను త్వరితగతిన నిర్మించాలని, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు, హౌసింగ్, విఎంసి అధికారులతో సోమవారం సాయంత్రం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ కాంట్రాక్టర్లు అందరూ సహకరించాలని త్వరితగతిన ఇళ్లన్నీ పూర్తి చేయాలని అన్నారు. కాంట్రాక్టర్లు, అధికారుల మధ్యలో ఉన్న సమన్వయ లోపం లో ఉన్న సమస్యలను ముఖాముఖి చర్చించడంతో సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వం తరపునుండి వారికి సంపూర్ణ సహాయం అందుతుందని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటారని అన్నారు. కాంట్రాక్టర్లకు కేటాయించిన ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర పాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) విభాగం పి. వెంకట నారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, హౌసింగ్ డిపార్ట్మెంట్ పిడి రజిని కుమారి, హౌసింగ్ సిబ్బంది, విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# శాయంపేట లో 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం

ఆకాంక్ష దినపత్రిక : తేదీ : 30.06.2025 రోజున శాయంపేట ఎస్సై %జీ%. పరమేశ్వర్ గారు తన సిబ్బందతో శాయంపేట గ్రామం నందు పెట్రోలింగ్ చేస్తుండగా మేరగుత్తుల లక్ష్మి %ఠ/శీ% రవీందర్ %=/శీ% శాయంపేట ఇంటి వద్ద గుడుంబా అమ్ముతున్నదనే నమ్మదగిన సమాచారం రాగ ఆచటికి వెళ్లి చూడగా వారి ఇంటి వద్ద గుండుంబా అమ్ముతూ కనిపించగా వెంటనే మేము పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి 10 లీటర్ల గుడుంబాను స్వాధీన పర్చుకొని సదరు మహిళను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టనైనది. ఎవరైనా గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తప్పవని శాయంపేట ఎస్సై %జీ%. పరమేశ్వర్ గారు ఈ సందర్భంగా తెలిపినారు

# ఉద్యమ కారుల శాంతి దీక్ష



ఆకాంక్ష దినపత్రిక: హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ తోలిదశమరియు మలిదశ ఉద్యమ కారుల శాంతి దీక్ష శాయంపేట మండల కేద్రంలో %ఖఖీ% మండల అదర్డులు ఇమిడితిట్టి రవిందర్ ఆధ్వరంలో శాంతియుత దీక్ష చేపట్టారు.వారికి %వీ=ూా మీ=ూా% అనుబంద సంఘాలు ఉద్యమకాయలకు సంఘీబావం తెలిపారు. %వీ=ూా% మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ (మాదిగ) %మీ=ూా% మండల అధక్షులు మామిడి భాస్కర్ మాదిగ %మీఖీ% రాష్ట్ర ప్రచార కార్యదరి ముక్కెర ముకేష్ రూందిగా జిల్లా సీనియర్ నాయకులు అరకిల దేవయ్య మాదిగ సంఘీభావం తెలిపారు ఉద్యమకారుయ కాంగ్రెస్ మానిఫ్వోలో పెట్టిన హామీలను అమలు చేయాలని %వీ=ూా% మండల అధ్యక్షుడు తుడుం వెంకష్ మాదిగ -ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు %వీ=ూా% జిల్లా సీనియరు నాయకులు అరికిల్ల దేవయ్య మాదిగ మట్లడుతు తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్రపాదనలో ఎన్నో ఇబ్బందులు ఎర్కోన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు

# జగన్నాథ రాతయాత్ర లో పాల్గొన్న కృష్ణ మూర్తి చారి



ఆకాంక్ష , శేరిలింగంపల్లి : ఎం ఐ జి శ్రీ సీతారాముల వారి దేవాలయంలో శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి, ప్రభాకర్ చారి, నారాయణ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ ఆ జగన్నాధుని ఆశీస్సులు ప్రజల పై ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. తెల్లాపురంలో ఇస్కాన్ మరియు తెల్లాపూర్ నైబర్ హుడ్ అసోసియేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి, హృషికేష్, దామోదరం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి భారీ చేరికలు.



శేరిలింగంపల్లి ఆకాంక్ష ప్రతినిధి.. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు తగిన న్యాయం జరగకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరికలు షురూ అయ్యాయి, ఈ నేపథ్యంలో తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్ ఉందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ఉన్నత స్థాయిలో నిలుస్తుందని బలంగా నమ్ముతూ, సోమ వారంరోజు సీనియర్ నాయకులు సాయినందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ సమక్షంలో, పాపి రెడ్డి కాలనీ నుండి దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వగతం తెలిపారు. రవి యాదవ్ మాట్లాడుతూ.. గత పదేళ్లు కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు తమ నాయకుడు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని వారంతా బిఆర్ఎస్ లో చేరారు. దళిత బంధు, కళ్యాణ్ లక్ష్మి, రుణమాఫీ, కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పడం తో తప్ప చేతలలో పని చేయడానికి రాదు అని.శనివారం గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో నూతనంగా ప్రారంభించిన పిజెఆర్ ఫ్లైఓవర్ మన బిఆర్ఎస్ పార్టీ అయామ్ లోనే 80% పనులు పూర్తి చేసుకున్నాము". ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, డాక్టర్ రవి కుమార్, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, గడ్డం శ్రీనివాస్ , కొండకల్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శంకర్, అనిత, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ పదవీవిరమణ సభ పాల్గొన్న సిపిఐ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు

పాలకొల్లు, జూన్ 30 (ఆకాంక్ష ) పాలకొల్లు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నలుగురు మున్సిపల్ పదవీ విరమణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు హాజరై అధ్యక్షత వహించి మాట్లాడారు. నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ ఇప్పటివరకు నీతి నిజాయితీలతో విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. పదవి విరమణ చేస్తున్న మున్సిపల్ కార్మికులు ముత్యాల రాంబాబు, బంగారు బాబురావు, సింగంపల్లి హనుమంతు ధనాల రాము అనే ఈ నలుగురు కార్మికులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ధనాల శ్రీనివాసు, ఆకుల అప్పారావు, ఆకుల వెంకటరమణ, ధనాల ఏడుకొండలు, ధనాల నాగేశ్వరరావు, మహిళా కార్మికులు సిబ్బంది పాల్గొన్నారు